

2వ పేజీలో...

## ఇమ్రాన్ దంపతులపై

# కొత్త తోషఖానా కేసు

## జైలులోనే విచారణ

ఇస్లామాబాద్: కొత్త తోషాఖానా కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీపై కోర్టు అభియోగాలను మోపింది. ఇమ్రాన్ ఖాన్ పై కత్తిగట్టిన పాక్ ప్రభుత్వం ఆయనను శాశ్వతంగా జైలులో ఉంచేందుకు ఒక కేసు తరువాత మరో కేసు బనాయిస్తున్నది. ఇమ్రాన్ దంపతులపై దాఖలైన తోషఖానా కేసుల పరంపరలో ఇది మూడవది. మొత్తంగా బనాయించిన కేసుల్లో ఏడవది. గత సంవత్సరం మే9న నిరసనల సందర్భంగా ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్స్‌పై దాడికి సంబంధించి పిటిఐ వ్యవస్థాపకుడు, ఇతర పార్టీ నాయకులపై అభియోగాలు మోపిన వారం రోజులకే ఈ కొత్త తోషఖానా కేసును తెరపైకి తెచ్చారు.

-సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితులను స్వయంగా పరిశీన

-సంక్షేమ హాస్టళ్లలో మంత్రులు, ఏ.ఐ.ఎస్ అధికారుల ఆకస్మిక తనికీలు

-రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో దాదాపు 8 లక్షలు విద్యర్థలు

-రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టళ్లను సందర్శిస్తారు



2వ పేజీలో...

## నేడు సంక్షేమ హాస్టల్ కు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2వ పేజీలో...

## స్వర్ణాంధ్ర విజన్-2047

# ఆవిష్కరణ

అమరావతి,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13: స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర ఏ 2047 పై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలు.. పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఈ సూత్రం ప్రధాన లక్ష్యం.



2వ పేజీలో...

## భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 : భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది.



## 16 నుంచి అసెంబ్లీకి

# కేసీఆర్..?

హైదరాబాద్, **యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:**తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు తిరిగి డిసెంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఏడాది పాలనపై రేవంత్ సర్కార్ సంతృప్తిని వ్యక్తం చేస్తుండగా? మరోవైపు బీఆర్ఎస్ అస్త్రాలను సిద్ధం చేస్తోంది. హామీల అమల్లో విఫలమైందంటూ విమర్శలు చేస్తోంది. అయితే ఈసారి కేసీఆర్ రాకపై ఆసక్తి నెలకొంది.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై వాయిదా పడిన సంగతి తెలిసిందే.



8వ పేజీలో...

# కేటీఆర్ ను విచారించేందుకు.. గవర్నర్ అమోదం.!

## ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13: తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది.



2వ పేజీలో...

-గ్రీన్ పవర్ ఉత్పత్తికి ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

# 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

## తమిళనాడులో అగ్నిప్రమాదం

# ఏడుగురు మృతి

చెన్నై, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ డిసెంబర్ 13 : తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమా దం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కు కుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసు పత్రులకు తరలించారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుప త్రికి తరలించారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. మెడికల్ ఫెసిలిటీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



2వ పేజీలో...

## ఉద్యమకారులకు అండగా...

# కాంగ్రెస్

## అంతు చిక్కని రేవంత్ వ్యూహం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13: కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వ పాలన వేడుకలు గులాబీ పార్టీకి కొత్త చిక్కులు తెచ్చి పెట్టాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గులాబీ పార్టీలో ఓ ఎమ్మెల్సీని డిఫెన్స్‌లోకి లాగింది. ప్రజా పరిపాలన వేడుకల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి కొత్త రూపం ఇస్తూ.. సచివాలయంలో ఆవిష్కరించింది కాంగ్రెస్ పార్టీ. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన కొంతమందికి కళాకారులకు సర్కార్ కోటి రూపాయాల నజరానాలు ప్రకటించింది. పైగా ఇంటి స్థలాన్ని కూడా ప్రకటించింది. ఇదంతా బాగానే ఉంది కానీ. నజరానా ప్రకటించిన జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పేరు కూడా ఉండడం పెద్ద చర్చకు దారితీసింది.కవి గోరటి వెంకన్న.. తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. తన రాగాలతో ఉద్యమ స్ఫూర్తి రగిలించారు.

ఇమ్రాన్ ఉంటున్న అడియాల జైలులోనే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారూఖ్ అర్జుమండ్ గురువారం నిర్వహించారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు ప్రస్తుతం బెయిలుపై ఉన్న ఇమ్రాన్ భార్య బుష్రా బీబీ తన న్యాయవాదితో కలసి హాజరయ్యారు. ప్రభుత్వం మోపిన తాజా అభియోగాలను ఇమ్రాన్, బుష్రా ఇరువురూ తోసిపుచ్చారు. దీనిపై వాంగ్మూలాలను నమోదు ఎదుట ఈ వారం తమ వాదనలు వినిపించనున్నారు. ఇమ్రాన్ తరపు న్యాయవాది గత నెలలో విచారణ సందర్భంగా ఈ ఆరోపణలను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. తోషఖానా పాలసీకి అనుగుణంగానే కానుకలను స్వీకరించారని అన్నారు. జులై 13న ఇద్దత్ కేసులో నిర్దోషులుగా వీరు బయటపడిన మరుసటి రోజే కొత్త తోషఖానా కేసు కింద వారిని తిరిగి జైలులో పెట్టారు.

తిప్పుకునేందుకు ట్రై చేస్తోందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించి ఆ పాట రాసిన అందెశ్రీని తమ వైపు తిప్పుకోగలిగారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న గోరటి వెంకన్నకు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించడంతో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌లో ఉన్న గోరటి వెంకన్న ఆ నజరానాను తీసుకుంటారా లేదా అని పెద్ద చర్చగా మారింది. ఓ కళాకారుడిగా తీసుకుంటే తప్పేంటని వాదించే వాళ్లు కూడా లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే నజరానాలను ఎమ్మెల్సీ సొంత పనులపై బయటకు వెళ్లినా ఆ యువ నేత మాత్రం నీడలా వెంటే ఉంటున్నారట. గోరటి వెంకన్న కూడా ప్రభుత్వ నజరానా తీసుకోనని.. తీసుకుంటానని ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేదు. దీంతో గోరటి వెంకన్న నిర్ణయం ఎలా ఉండబోతుందని ఉత్కంఠ మొదలైంది. ఇప్పటికే గోరటి వెంకన్న బీఆర్ఎస్ పార్టీతో అంటీముట్టన్నట్లు ఉంటున్నారు. ఇప్పుడు సడెన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నజరానా ప్రకటించడంతో గోరటి వెంకన్న ఎలా రియాక్ట్ అవుతారని పెద్ద టాపిక్ గా మారింది.

# 16 నుంచి అసెంబ్లీకి కేసీఆర్..?

**మొదటిపేజీ తరువాయి...**

తిరిగి ఈనెల 16వ తేదీన నుంచి శాసనసభ, మండలి ప్రారంభం కానున్నాయి. అయితే రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఏడాది పూర్తి చేసుకుంది. డిసెంబర్ 9వ తేదీ నాటికి రేవంత్ సర్కార్ ఏడాదా పాలన పూర్తి అయింది. కీలకమైన హామీలను అమలు చేస్తూ? ప్రజా పాలనకు అద్దం పట్టేలా పాలన సాగిందని ప్రభుత్వంలోని మంత్రులు, నేతలు చెప్పుకొస్తున్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన వేళ ప్రజాపాలన విజయోత్సవాలను కూడా నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలు జరిగాయి. 9వ తేదీ సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. రాష్ట్రంలో రుణమాఫీతో పాటు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ వంటి హామీలను అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మరోవైపు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా? తెలంగాణ తల్లి విగ్రహంపై సీఎం ప్రకటన చేశారు. ఆ తర్వాత సభను 16వ తేదీకి వాయిదా వేశారు. అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. గత సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాదోపవాదనలు కొనసాగాయి. ఓవైపు సీఎం రేవంత్ సహా మంత్రులంతా? గత బీఆర్ఎస్ పాలను ప్రస్తావిస్తూ విమర్శలు, ప్రశ్నాస్త్రాలను సంధించారు. అయితే అంతే ధీటుగా బీఆర్ఎస్ వైపు నుంచి కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి నేతలు? సమాధానాలు, ప్రశ్నలు సంధించారు. అయితే గత బడ్జెట్ సమావేశాల సందర్భంగా? ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పటికీ సభలో మాట్లాడలేదు. మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ?. బడ్జెట్ లోని లోపాలను ఎత్తి చూపారు. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో ఈసారి కేసీఆర్ వస్తారా..? లేదా?? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్? ఈ ఏడాది కాలంలో అసెంబ్లీ వేదికగా మాట్లాడలేదు. బడ్జెట్ సందర్భంగా కేవలం హాజరయ్యారు. ఆరోగ్య పరిస్థితుల కారణంగా ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం కూడా స్పీకర్ ఛాంబర్ లోనే చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలోని వైఫల్యాలను సభ వేదికగా ఎత్తి చూపాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇటీవలే కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. లగచర్ల భూముల అంశం, రుణమాఫీ, రైతు భరోసా, మూసీ సుందరీకరణ, హైడ్రా కూల్చివేతలు, తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, గురుకులాల్లో పరిస్థితుల వంటి పలు కీలక అంశాలపై సర్కార్ ప్రశ్నించేలా సిద్ధమవ్వతున్నారు

# నేడు సంక్షేమ హాస్టల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...**



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు శనివారం గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను స్వయంగా సందర్శించి సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితులను స్వయంగా పరిశీలించనున్నారు. అనతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారు. రాష్టంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు డైట్ చార్జీలను 40శాతం, కాస్మెటిక్ చార్జీలను 200శాతం పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు రాష్ట్రంలోని పాఠశాలల్లో ప్రభుత్వం రూ.667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా కల్పించింది. హాస్టళ్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన రాష్ట్ర విద్యా కమిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఇంకా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో మరింత పౌష్టికాహారం అందించి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్టంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టళ్లను సందర్శించనుంది. శనివారం వ్యక్తిగతంగా పరిస్థితులను సమీక్షింస్తారు.

**ముఖ్యమంత్రి, మంత్రుల వర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల్లోని సంక్షేమ హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించనున్నారు. ఖమ్మం జిల్లా బోనకల్‌లోని ఎం జే పి బి సి డబ్ల్యూ ఆర్ జే సి (బాలికల) మధిర పాఠశాలలో ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క తనిఖీలు నిర్వహించనున్నారు. భూపాలపల్లి జిల్లా ఘన్‌పూర్‌లోని మైలారం గ్రామం ఎం జే పి బి సి డబ్ల్యూ ఆర్ జే సి (బాలికలు), మంత్రులు దామోదర్ రాజనరసింహ సందర్శించనున్నారు. డి శ్రీధర్ బాబు ఎం జే పి బి సి డబ్ల్యూ ఆర్ జే సి (బాలికలు), మైలారం గ్రామం, ఘన్‌పూర్, భూపాలపల్లి జిల్లా, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టి జీ టి ఎస్ డబ్ల్యూ ఆర్ జే సి (బాలికలు), మాదిరిపురం, తిరుమలాయపాలెం, ఖమ్మం జిల్లా, పొన్నం ప్రభాకర్ టి జీ ఎస్ డబ్ల్యూ ఆర్ జే సి (బాలురు) సందర్శిస్తారు, హైదరాబాద్, శ్రీమతి కొండా సురేఖ సందర్శించనున్నారు టి జీ టి ఎస్ డబ్ల్యూ ఆర్ జే సి (బాలురు), హత్నూర్, సంగారెడ్డి శ్రీమతి దాసరి అనసూయ సీతక్క ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), నెరిగొండ, ఆదిలాబాద్, తుమ్మల నాగేశ్వరరావు సందర్శించనున్నారు ఏకలవ్య మోడల్ ఆర్ ఐ టి డబ్ల్యూడి, గండుగులపల్లి, దమ్మపేట మండలం, బద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూపల్లి కృష్ణరావు టి జీ ఎస్ డబ్ల్యూ ఆర్ జే సి (బాలికలను) సందర్శించనున్నారు.

# నేను రైతు బిడ్డను.. నేను రైతుకూలీ కొడుకును..

## రాజ్యసభలో ధన్‌కడ్ వర్సెస్ ఖర్గే




న్యూఢిల్లీ: రాజ్యసభలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. చైర్మన్ జగదీప్ ధన్‌కడ్.. ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే మధ్య మాటల యుద్ధం సాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని విపక్షాలు కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ధన్‌కడ్ మాట్లాడుతూ.. గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసు అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్లు ధన్‌కడ్ పేర్కొన్నారు. విపక్షాలు పట్టుపట్టడంతో.. చైర్మన్ ధన్‌కడ్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డను, నేను ఎటువంటి బలహీనతను ప్రదర్శించబోనని ధన్‌కడ్ తెలిపారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసు అని, నేను చాలా ఓపిక పట్టాను, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదు అని అన్నారు. రూల్స్‌ను చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానన్నారు. ఆ సమయంలో ఖర్గే, ధన్‌కడ్ మధ్య మళ్లీ మాటలు పెరిగాయి. మీ రైతు బిడ్డ అయితే, నేను ఓ రైతుకూలీ కుమారుడిని అని ఖర్గే అన్నారు. రైతు బిడ్డను అవమానిస్తున్నట్లు మీరు ఆరోపిస్తున్నారని, కానీ నేను ఓ కూలీ బిడ్డను అని మీకు చెబుతున్నాని ఖర్గే అన్నారు. మీరు చేసే ప్రశంసలు వినడానికి మేం సభకు రాలేదని ఖర్గే పేర్కొన్నారు. మీరు ఎటువంటి ప్రశంసలు వినాలనుకుంటున్నారో తనకు తెలుసు అని ధన్‌కడ్ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తున్న తీరు తనను వ్యక్తిగతంగా బాధకు గురిచేస్తోందని ధన్‌కడ్ అన్నారు. తనకు వ్యతిరేకంగా తీర్మానం తీసుకురావడం తప్పు కాదు అని, కానీ రాజ్యాంగ వ్యతిరేకంగా ఆ ప్రక్రియ సాగుతోందన్నారు. ప్రతి రోజు చైర్మెన్‌పై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తన ఛాంబర్‌కు వచ్చి మాట్లాడాలని, అధికార, ప్రతిపక్ష నేతలతో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ధన్‌కడ్ తెలిపారు. ఆ సమయంలో ఖర్గే మాట్లాడుతూ.. చైర్మెన్ తనను గౌరవించడం లేదని, అలాంటప్పుడు మిమ్మల్ని ఎలా గౌరవిస్తానని, మీరు నన్ను అవమానిస్తున్నారని అన్నారు. ఆందోళన కొనసాగడడంతో.. సభను సోమవారానికి వాయిదా వేశారు.

# స్వర్ణాంధ్ర విజన్-2047 ఆవిష్కరణ

**మొదటిపేజీ తరువాయి...**

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్.. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు - వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు. స్వచ్ఛాంధ్ర స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌ను 10సూత్రాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్థాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు.

**ట్రాఫిక్ ఆంక్షలు**

స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమానికి శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజలు, అధికారులు తరలివచ్చిన నేపథ్యంలో విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు నగర ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం6గంటల వరకుట్రాఫిక్ఆంక్షలు అమలు లో ఉంటాయని తెలిపారు. విజయవాడలోకి భారీ వాహనాలు రాకుం డా నగరం వెలుపల నుంచే వాటి రాకపోకలను నియంత్రించనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, గుడివాడ, పామర్రు అవనిగడ్డ మీదుగా మళ్లించనున్నట్లు చెప్పారు. చెన్నై- హైదరాబాద్ వెళ్లే వాహనాలను మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, నల్గొండ మీదుగా హైదరాబాద్‌కు మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

# 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి...**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** 2030 నాటికి 20 గిగా వాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది, పునరుత్పత్తి(గ్రీన్ పవర్) విద్యుత్ రంగం దిశగా రాష్ట్రం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిసెంబర్ 14 నుండి 20, 2024 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా , తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పొదుపు వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి విద్యుత్ అభివృద్ధి సంస్థ అధికారులు రూపొందించిన 2025 సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ పొదుపు క్యాలెండర్ను శుక్రవారం ప్రగతి భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2030 నాటికి 20 గిగావాట్ల పునరుత్పత్తి విద్యుత్, 2035 నాటికి 40 గిగావాట్ల స్థాపన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తుందని వెల్లడించారు. విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థత సాధన కు అన్ని రంగాల్లో టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. గత ఏడాదికాలంగా టిజిఆర్ఈడిసిఓ చేపట్టిన కార్యక్రమాలను వి. సి. ఎం. డి. వావిల్ల అనిల డిప్యూటీ సీఎంకు వివరించారు. టిజిఆర్ఈడిసిఓ, విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థతకు , బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ ) తో కలిసి వివిధ కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రం ఇసిబిసి అమలులో దేశంలోనే మొదటి స్థానంలో ఉందిని, ఈ కోడ్ ప్రకారం 879 కమర్షియల్ భవనాలు ఇసిబిసి అనుగుణంగా మార్పు చెందడంతో 392.21 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా జరిగిందని వివరించారు. కూల్ రూఫ్ పాలసీ 2023-28, తెలంగాణ కూల్ రూఫ్ పాలసీ దేశంలోనే మొట్టమొదటి పాలసీ అని, ఇది వేసవి కాలంలో తాపాన్ని తగ్గించి శక్తి వినియోగాన్ని తగ్గిస్తుందని తెలిపారు. మూడుసార్లు జాతీయ విద్యుత్ పొదుపు అవార్డులు తెలంగాణ రాష్ట్రం అందుకుందని, విద్యుత్ పొదుపు వారోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మీడియా ద్వారా విస్తృత ప్రచారం, విద్యుత్ ర్యాలీలు, డిబేట్లు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎంకు వివరించారు. ప్రతి సంవత్సరం తెలంగాణ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ ఇచ్చి సంరక్షణా కార్యక్రమాల్లో విశిష్టమైన పనితీరు అందించినవారిని గౌరవించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీజీ రెడ్కో జిఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి

**మొదటిపేజీ తరువాయి...**

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు.

ప్రపంచమంతా నమ్ముతున్న ఓ జోస్యాన్ని వింటుంటే ఈ భయాలన్నీ నిజమేనని నమ్మాల్సి వస్తుంది. రాబోయే విలయం గురించి ప్రపంచ ప్రఖ్యాత భవిష్యవాణి బాబా వంగా షాకింగ్ జోస్యం చెప్పింది. ఆమె చెప్పిన మాటలు తేలికగా కొట్టి పారేయలేం. ఎందుకంటే, 50 ఏళ్ల క్రితమే భవిష్యత్తును ఊహించిన బాబా వంగ చెప్పిన చాలా విషయాలు ఇప్పటికే నిజమై కనిపించాయి. రాబోయే కాలం గురించి ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తోంది. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు పుడుతోంది. ప్రస్తుతం పెద్దగా కనిపించని కమ్యూనిజం భవిష్యత్తులో ప్రపంచాన్ని ఏలుతుందనే జోస్యం నుండి యూరప్‌లో యుద్ధాలు.. తెల్లవాళ్లకు ముస్లీం రాజుగా మారడం.. భూమి బద్దలై పోవడం వంటి భారీ షాక్ ఇచ్చే అంశాలు ఆమె ప్రిడిక్షన్‌లో ఉన్నాయి. 2025లో యూరప్‌లో భయంకరైన యుద్ధం జరుగుతుందనీ.. ఇది చాలా విధ్వంసానికి కారణం అవుతుందనీ.. ప్రపంచ నాశనానికి ఇదే మొదలని బాబా వంగా జోస్యం చెప్పారు.బాబా వంగ బతికున్న కాలంలో ఓ ఇంటర్వ్యూలో రష్యా అధ్యక్షుడు పుతిన్ గురించి చెప్పింది. అలాగే, కమ్యూనిజం ప్రపంచాన్ని ఏలుతుందని అంచానా వేసింది. దీన్ని బట్టి, పుతిన్ నాయకత్వంలో కమ్యూనిజం ప్రపంచ ఆధిపత్య శక్తిగా అవతరిస్తుందని తెలుస్తుంది. ఆమె జోస్యం ప్రకారం, 2043 కల్లా ప్రపంచమంతా కమ్యూనిజం చేతుల్లోకి వెళ్తుంది. ఇది 2025లోనే ప్రారంభం అవుతుంది. దీనికి 2025లో జరిగే అత్యంత భయంకరమైన యుద్ధం కారణం అవుతుందని కూడా బాబా వంగా అంచనా వేసింది. 2025లో యూరప్‌లో ఘోరమైన యుద్ధం జరుగుతుందనీ.. ఇది ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందనీ? భారీ స్థాయిలో ధన, ప్రాణ నష్టం వాటిల్లుతుందని ఆమె ఊహించింది.ఈ జోస్యంలో నిజం ఎంతనేది అటుంచితే? ప్రస్తుత పరిస్థితులను బట్టి.. కమ్యూనిస్ట్ దేశాలైన రష్యా, చైనాలకు అమెరికాకు మధ్య ఆధిపత్య పోరు పీక్స్‌లో ఉంది. ఇటీవల పుతిన్ చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే.. పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఇచ్చిన ఆయుధాలు రష్యా లోపల ప్రయోగిస్తే అది భయానక యుద్ధానికి దారి తీస్తుందనే సూచనలు ఉన్నాయ్. దానికి నాటో దేశాలు, అమెరికా, యూరప్ కంట్రీలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కూడా పుతిన్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తాజాగా, ఓ16 మాజీ చీఫ్ రిచర్డ్ డీర్లవ్ కూడా దీనిపై యూకే పీఎంకు సూచనలు చేశారు. పుతిన్ యూకేపై యుద్ధానికి దిగుతారని హెచ్చరించారు.ఇక, ఐరోపాలో యుద్ధం గురించి బాబా వంగ అంచనాతో పాటు, 2043 నాటికి యూరప్ ముస్లింల పాలనలోకి వస్తుందని.. 2076 నాటికి ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం తిరిగి వస్తుందని అంచనా వేశారు. అంటే, కమ్యూనిస్ట్ కంట్రీలుగా ఉన్న రష్యా, చైనాలు ప్రపంచాన్ని ఏలతాయనే అనుమానాలకు ఇది బలం చేకూరుస్తుంది. బాబా వంగ, 2025లో ఐరోపాలో క్రూరమైన యుద్ధాలు జరుగుతాయని హెచ్చరించింది. ఇదే విషయాన్ని, నోస్ట్రడమస్‌గా పాపులర్ అయిన, 16వ శతాబ్దానికి చెందిన మిచెల్ డి నోస్ట్రెడామ్ కూడా చెప్పాడు. ఐరోపా భూభాగాలు క్రూరమైన యుద్ధాల్లో పాల్గొంటాయని హెచ్చరించాడు.భారీ విధ్వంసం, భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగిస్తుందని అంచనా వేశాడు. అయితే, పుతిన్ ప్రారంభించిన ఉక్రెయిన్ యుద్ధం ఈ అంచనాలను నిజం చేస్తున్నట్లు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక, నోస్ట్రడమస్ చెప్పిన విషయాల్లో.. "పురాతన ప్లేగు శత్రువుల కంటే ఘోరంగా నష్టాన్ని కలిగిస్తుందని'' కూడా చెప్పాడు. ఇది బ్రెజిల్‌లో అగ్రిపర్వతాల బూడిద, భారీ వరదలతో సహా ఇతర విపత్తులను సూచిస్తుంది. అలాగే, 2043 నాటికి యూరప్ ముస్లీంల వశం అవుతుందనే ఊహకు, బలం చేకూరుస్తూ.. మిడిల్ ఈస్ట్ యుద్ధంలో భాగంగా ఇరాన్‌తో పాటు కొన్ని ఇస్లామిక్ దేశాలు యూరప్‌కు వార్నింగ్ ఇస్తూనే ఉన్నాయి.ఫ్రెంచ్ ఆధ్యాత్మికవేత్త నోస్ట్రడామస్ కన్నా ఎక్కువ కచ్చితంగా ప్రపంచ భవిష్యత్ పరిణామాలు అంచనా వేసింది బల్గేరియాకు చెందిన బాబా వంగ.. 1996లో తన 85వ ఏట చనిపోయిన బాబా వంగ.. ఇప్పుడు జరుగుతున్న చాలా పరిణామాలు ఆమె బతికున్నప్పుడే అంచనా వేసింది. చిన్నప్పుడు వచ్చిన ఓ భయంకర పెనుతుపానులో కళ్లు పోగొట్టుకున్న బాబా వంగ, దూరదృష్టితో భవిష్యత్ పరిణామాలు చూసిందనీ.. ఆమె చెప్పినవి చెప్పినట్లు కచ్చితంగా జరుగుతున్నాయని చాలా మంది నమ్ముతారు.దానికి తగ్గట్లే, ఆమె చెప్పిన వాటిలో దాదాపు 85 శాతం నిజంగా జరగడమే ఇప్పుడు అందర్నీ ఆందోళనకు గురిచేస్తుంది.



**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )** జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని డిసెంబరు 14వ తేదీన నిర్వహించబడుతుంది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1991లో ఈ జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ప్రారంభించబడింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమేకాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తుంది. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తారు.ఇంధన పరిరక్షణ అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు.1991వ సంవత్సరం నుండి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం రోజున ఇంధన పరిరక్షణకు కృషి చేసిన వివిధ పరిశ్రమలు కంపెనీలకు అనగా ఇండస్ట్రియల్ యూనిట్లకు, హోటళ్ళకు, ఆసుపత్రి భవనాలకు, కార్యాలయాలకు, షాపింగ్ మాల్ బిల్డింగులకు, జోనల్ రైల్వే, రాష్ట్ర సంబంధ ఏజెన్సీలు, మున్సిపాలిటీలు, థర్మల్ పవర్ స్టేషన్లు కు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు అందజేస్తున్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు అన్నదానం



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన స్వర్గీయ గట్ల చంద్రయ్య స్మారకార్థం అమెరికాలో టెక్సాస్ లో నివాసం ఉంటున్న అతని మనుమరాలు కొత్తూరు నవ్య -విష్ణువర్ధన్ కళాశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకి తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఏఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులు శ్రీధర్ రావు,ఝాన్సి, తిరుపతి ,తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీప రాణి, వనిత కుమారి, సిబ్బంది బియ్యా బాని, రాజన్న, సుజాత ,అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** రాజ్ భవన్‌లో ప్రీ-క్రిస్మస్ వేడుకలు గొప్ప మతపరమైన ఉత్సాహం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఈ వేడుకలను పురస్కరించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. రాజ్‌భవన్ పరివార్ సభ్యులు పిల్లలతో కలిసి, క్రిస్మస్ పండుగకు ప్రతీక అయిన ఐక్యత సద్భావన స్ఫూర్తిని నొక్కిచెప్పిన గవర్నర్ ఆనందాన్ని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పండుగ స్ఫూర్తి ప్రతిధ్వనించింది, రాజ్‌భవన్ పరివార్‌ను ఒక వెచ్చని, ఉత్సాహపూరితమైన సమావేశానికి తీసుకువచ్చింది.. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ప్రఖ్యాత సంగీత బృందం ఫెస్టివల్ కోరిస్టర్స్ వారి కరోల్ గానంతో పాటు అందంగా అలంకరించబడిన క్రిస్మస్ చెట్టు యొక్క ప్రకాశంతో పాటు ఆనందం, పండుగ వాతావరణాన్ని సృష్టించింది. అనతరం గవర్నర్ తన హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు, ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సామరస్య విలువలను కలిగి ఉండాలని, రాజ్‌భవన్ కుటుంబ సభ్యులతో కలిసి పంచుకోవడం ఆనందంగా ఉందని అయన అన్నారు. ఈ వేడుకల్లో ఆనందకరమైన సందర్భాన్ని జరుపుకోవడం, సఖ్యత మరియు పండుగ స్ఫూర్తిని బలోపేతం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం శ్రీమతి అరుణా బహుగుణ ఐపిఎస్ (రిటైర్డ్), శ్రీమతి రెబెల్లో ఐఏఎస్ (రిటైర్డ్), శ్రీమతి సోనిబాలా దేవి ఐఫ్ఎస్, రాజ్ భవన్ సీనియర్ అధికారులు సహా అతిథులు కూడా పాల్గొన్నారు.

# వజ్ర వాహనం ప్రధానంగా అల్లర్లు సమయంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది

### పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** నూతన సాయుధ దళ (ఎఆర్) కానిస్టేబుళ్ళకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఎఆర్ పోలీసు విధులలో బాగంగా అల్లర్ల సమయంలో ఉపయోగించే పోలీస్ వజ్ర వాహనం గురించి అవగాహనా కల్పించడం జరిగింది. రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అల్లర్లు జరిగే సమయంలో స్మోక్, స్టన్ గ్రెనేడ్ (భారీ శబ్దం తో కూడిన) సెల్స్ ఏవిదంగా ఫైర్ చేయాలనీ స్వయంగా ఫైర్ చేసి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ వజ్ర వాహనం ప్రధానంగా తీవ్రమైన అల్లర్లు చోటుచేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని పోలీసులకు వజ్రాయుధంలా ఉపయోగపడుతుంది అని అన్నారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు ఒకేసారి ఈ వజ్రా వాహనం ద్వారా ఏడు సెల్స్ ఉపయోగించి ఫైర్ చేసి పరిస్థితిని చక్క దిద్దడం జరుగుతుందన్నారు. అలాగే శాంతి భద్రతల విధుల్లో ఉన్న పోలీసుల భద్రత దృష్ట్యా ఈ వాహనానికి చుట్టూ, ఇనుప జల్లేడ ఉంటుందని తెలిపారు. అంతేకాదు ఎక్కువగా ఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో పోలీసులు అల్లర్లను కట్టడి చేసేందుకు ఈ వాహనంలో 12 మంది సిబ్బంది సైతం ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏసిపి సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ లు పాల్గొన్నారు.

## పట్టణంలోని అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే విజయ రమణ రావు



**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** పట్టణంలోని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణ రావు పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే టీఎఫ్ ఐడీసి నిదుల ద్వారా ప్రారంభం కానున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కొరకు నెల రోజుల క్రితం 30 కోట్ల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేసుకుని పనులు మొదలు పెట్టడం జరిగిందని 9 ప్యాకేజీలకు గాను 7 ప్యాకేజీల పనులు మొదలు పెట్టడం జరిగిందని ఈనెల 4వ తేదీన పెద్దపల్లి పట్టణానికి వచ్చిన ముఖ్యమంత్రివర్యులు ఏనుమల రేవంత్ రెడ్డి పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 4 ఎకరాల స్థలంలో నాలుగు కోట్ల రూపాయలతో పార్కు ఏర్పాటు చేసుకోవడం మిగతా 11 కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇతరత్రా పనులను చేసుకోవడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రానున్న ఆరు నెలల్లో మరో 45 కోట్ల రూపాయల తో పనులు చేయుటకు అనుమతులు తీసుకోవడం జరిగిందని, పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండా చౌరస్తా వరకు,జెండా చౌరస్తా జెండా నుండి మజీద్ వరకు అలాగే జెండా నుండి సుభాష్ విగ్రహం వరకు 75 లక్షల రూపాయలతో 40 ఫీట్లతో బిటి రోడ్డు పనులను త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు మున్సిపల్ ఏఈ, కౌన్సిలర్లతో కలిసి రోడ్డు వెడల్పు స్థలాలను పరిశీలించి, పట్టణ ప్రజలకు వారికి అనుకూలంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం చేయిస్తామని, దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , కౌన్సిలర్లు నూగిల్ల మల్లన్న, భూతగడ్డ సంపత్,పాగల సోని శ్రీకాంత్, మున్సిపల్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫాం సాగు లక్ష్యాన్ని చేరాలి




**సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** ఆయిల్ ఫాం సాగు ఈ సంవత్సర లక్ష్యాన్ని తప్పనిసరి గా చేరేలా పనిచేయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి జిల్లా లోని ఆయిల్ ఫ్రేడ్ వ్యవసాయ మరియు ఉద్యాన వన శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా లోని ఆయిల్ ఫ్రేడ్, వ్యవసాయ మరియు ఉద్యాన వన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమిక్ష నిర్వహించారు.ముందుగా జిల్లాలో ఇప్పటి వరకు 12,200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2024-25సంవత్సరానికి గాను 4000ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఈ సంవత్సరం 1817 ఎకరాలు డిడిలు కట్టించగా అందులోను 1020 ఎకరాల్లో మొక్కలు పెట్టడం పుర్తైయ్యిందని తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. అలాగే ఆయిల్ పాం కర్మాగారం సైతం వచ్చే ఏడాది మార్చి నెల లోపూ పూర్తి అవుతుంది. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే ప్రక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి.మీ మండలాలోని పనిలో వెనకబడిన క్లస్టర్ల ను రోజువారీ పర్యవేక్షణ చేసి ఆయా క్లస్టర్ లలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు మీటింగ్ లు పెట్టాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రేడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాదిక, ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

**బాపట్ల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** బాపట్ల 132 కెవి ఉప కేంద్రంలో మరమ్మతులు కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు బాపట్ల డి. ఈ. ఈ టి.శ్రీనివాసరావు ప్రకటనలో తెలియజేశారు. కావున వినియోగదారులందరూ గమనించి సహకరించవలసిందిగా వారు కోరారు పట్టణము, గ్రామీణ ప్రాంతము అదే విధంగా కర్లపాలెం మండలంలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాపట్ల సబ్ డివిజన్.



ఇటీవలే కామ్రేడ్ భీష్మారావు 39వ వర్ధంతి జరిగింది. డిసెంబర్ 13 కామ్రేడ్ చంద్రరావు వర్ధంతి. 1985వ సంవత్సరంలో జరిగిన ఈ ఘటనలు ఇప్పటికీ తడి ఆరని జ్ఞాపకాలే.

బండారు చంద్రరావు (బిసిఆర్) 18 సంవత్సరాల వయస్సులో దేశంలో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటం చూసి ఉత్తేజితులై ప్రజా పోరాటాల్లో పాల్గొంటూ వచ్చారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలపై జరుగుతున్న దోపిడీ, అణచివేతలను చూసి చలించిపోయి ఈ ప్రజల కోసం పూర్తికాలం పనిచేయాలని అనుకున్నారు. ఆ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలో పని చేయటం

ఎంప్లాయిస్ యూనియన్ స్థాపించి అధ్యక్ష కార్యదర్శులుగా బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు అనేక మిలిటెంట్ ఉద్యమాలను నడిపించారు. పార్టీలతో నిమిత్తం లేకుండా పేద ప్రజలు ఈ పోరాటాలలో పాల్గొన్నారు. గ్రామాలకు గ్రామాలు, వేలాదిగా ప్రజలు పార్టీ వైపు ఆకర్షితులయ్యారు. సిపిఐ(ఎం) పెద్ద పార్టీగా అవతరించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టి అనేకసార్లు హత్య ప్రయత్నాలకు పాల్పడింది. దాడులు చేసింది. అప్పటికే మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల అటవీ ప్రాంతంతో కలగలిసి ఉన్న ఈ ప్రాంతంలో పట్టు సాధించాలని చూస్తున్న పీపుల్స్‌వార్ గ్రూపు కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై మార్క్సిస్టు పార్టీని ఉమ్మడి శత్రువుగా చేసుకున్నారు. మార్క్సిస్టు పార్టీని వదిలేసి ఇంకా ఏ పార్టీలోనైనా చేరండి, లేకపోతే చంపుతామని పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్లు 1980 నుండి బెదిరింపులు మొదలుపెట్టారు. అన్ని మండలాల్లో దాడులు చేశారు. బిసిఆర్‌ను చంపుతామని కబురు పెట్టడం, బెదిరింపు లేఖలు రాయడం చేశారు. ప్రజా చైతన్యం పట్ల విశ్వాసంతో వారిని హెచ్చరికలను లెక్కజేయలేదు కామ్రేడ్ చంద్రరావు. 1982లో చంద్రరావు సోదరుల కుటుంబాలపై గోళ్ళగట్ట గ్రామంలో దాడి చేసి–మీ తమ్ముడిని అదుపులో పెట్టండి లేదా చంపుతామని–వారి చేతులు విరగ్గొట్టి బెదిరించి వెళ్ళారు. ఇలాగే కుంజా బొజ్జి, శ్యామల వెంకటరెడ్డి, యలమంచి సీతారామయ్య, పులి రామయ్య, చింతూరు వెంకట్రావు, స్వరాజ్యేశ్వరమ్మ, పాయం సీతమ్మ వంటి అనేకమంది

మరణాలను చూసిన భద్రాచలం నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున సమీకృతులై హత్యా రాజకీయాలను తిప్పికొట్టారు. విల్లంబులు ధరించి గ్రామాలను కాపాడుకున్నారు. కొన్ని సంవత్సరాలపాటు గ్రామాల్లోకి, ప్రజల మధ్యకి రాలేక నక్సల్స్ దాక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. 1988లో గిరిజన నాయకుడు పులి రామయ్యను దారుణంగా నరికి చంపారు. 1996లో శ్యామల వెంకటరెడ్డిని హత్య చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలను హత్యలు చేసినా పార్టీని లేకుండా చేయటం వాళ్ళ తరం కాలేదు. కార్యకర్తలు, నాయకులతో పాటు చనిపోయిన కుటుంబాలకు చెందిన భార్యాబిడ్డలు కూడా కదిలి ఈ ఉద్యమాన్ని కాపాడటానికి నడుం కట్టారు. అందుకే ప్రజలు పార్టీ వెనక నిలబడ్డారు. భద్రాచలం పట్టణం మొదలుకొని మారుమూల గ్రామాల వరకు అనేక డజన్ల కొద్దీ స్థానిక సంఘాలను నిర్మించడం కామ్రేడ్ బి.సి.ఆర్ ప్రత్యేకత. ప్రజా సంఘాలను స్వతంత్రంగా ప్రజాతంత్ర పద్ధతిలో నడిపించేవారు. అంగన్వాడి సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలుత పురుడు పోసుకున్నది భద్రాచలంలోనే. పార్టీ శాఖలను సక్రమంగా నడిపేందుకు, మారుమూల గ్రామాలకు కూడా ప్రజాశక్తి పత్రికను అందుబాటులో ఉంచేందుకు కృషి చేశారు. కార్యకర్తల కుటుంబాల సభ్యులతో అత్యంత ప్రేమపూర్వక సాన్నిహిత్య సంబంధాలు నాయకులకు ఉండేవి. అవన్నీ మనం అనుసరించదగిన పద్ధతులు.



**మంథనియదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** జాతీయ పంచాయతీ అవార్డు లలో భాగంగా పెద్దపెల్లి జిల్లా మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ కి మహిళా స్నేహపూర్వక అవార్డులో భాగంగా దేశం లో 2 అవార్డు సాధించి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరించి శుక్రవారం హైద్రాబాద్ మినిస్టర్ క్వార్టర్ లో తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మేర సతీష్ కుమార్, మంథని ఎంపీడీవో పూర్ణ చందర్, మంథని ఎంపీఓ శేషయ్య సూరి, జూలపల్లి ఎంపీఓ వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి రాంకిశోర్, డిపిఎం రజాక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జాతీయ అవార్డును చూపించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రానున్న కాలం లో పెద్దపల్లి జిల్లా కి ఎక్కువ అవార్డులు తీసుకువచ్చి దేశ స్థాయి లో పెద్దపల్లి జిల్లా కి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

# గిరిజన గురుకులాల టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

## యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయం –సమ్మె మరింత ఉధృతం

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎపి గిరిజన సంక్షేమ గురుకులాల ఔట్ సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి డిమాండ్ చేసింది. కమిటీ పిలుపు మేరకు గురువారం నిర్వహించిన 'ఛలో విజయవాడ' కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ టీచర్లు, లెక్చరర్స్ వేలాదిగా పాల్గొని, ధర్నా చౌక్‌లో నిరసన తెలియజేశారు. గత నెల 16వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సమ్మెను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.లక్ష్మీనాయక్, జె.మల్లిఖార్జున నాయక్‌లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మద్దతు కోరడం, 16న ఐటిడిఎ, డిటిడబ్ల్యూ కార్యాలయాల వద్ద ధర్నాలు, 17న బిక్షాటన, 18న పిల్లలకు ధర్నా శిబిరాలలో పాఠాల బోధన, 19న ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద ధర్నాలు, సామాజిక వినతి పత్రాలు ఇవ్వడం, 20న విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలల ముందు నిరసనలు, 21న వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అండ్ టీచర్స్ జెఎసి ఛైర్మన్ ఎ.వి నాగేశ్వరరావు గిరిజన సంక్షేమ గురుకులాల టీచర్స్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజన గురుకులాల టీచర్లను గత ప్రభుత్వం అన్యాయంగా ఔట్ సోర్సింగ్ పద్ధతిలోకి మార్చిందన్నారు. దాదాపు 10 ఏళ్లకుపైగా గిరిజన విద్యార్థులకు నిబద్ధత, అంకిత భావంతో అతి తక్కువ వేతనాలకే సేవలందిస్తున్న వీరి వేతనాలను వెంటనే పెంచాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ తరహాలో కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని, మెగా డిఎస్సి నుంచి మినహాయింపు ఇచ్చి అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు మాట్లాడుతూ, గురుకుల టీచర్లు చేయబోయే పోరాటాలన్నింటికీ మద్దతు ఇస్తానని తెలియజేశారు. గిరిజన సమాఖ్య అధ్యక్షులు కె.రాజానాయక్ సంఘీభావం తెలుపుతూ గిరిజన ప్రాంతాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులపై వివక్ష తగదని, వీరందర్నీ కాంట్రాక్టు విధానంలోకి మార్చాలని డిమాండ్ చేశారు. సిఎంకు లేఖ రాసిన సిపిఐ: గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులను కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సిఆర్‌టి)గా మార్చి 2022 పిఆర్‌సి ప్రకారం జీతాలు చెల్లించాలని సిపిఐ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ గురువారం లేఖ రాశారు. గత 15 ఏళ్లుగా వీరు గిరిజన సంక్షేమ గురుకులాల్లో అతి తక్కువ జీతానికి పని చేస్తోన్నారని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం వీరి డిమాండ్లపై చర్చించి వెంటనే పరిష్కరించాలని సిఎంను కోరారు.

# వరంగల్ అభివృద్ధిపై రేవంత్ సర్కారు స్పెషల్ ఫోకస్ ఎందుకు?




**వరంగల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** తెలంగాణలో రాజధాని హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం వరంగల్. అందుకే వరంగల్ అభివృద్ధిపై రేవంత్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. తెలంగాణలో హైదరాబాద్ స్థాయిలో వేరే ఏ నగరం లేదు. ఆ స్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం వరంగల్‌కే ఉండటంతో.. ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి.. డెవలప్ చేస్తోంది. వరంగల్ నగరం అభివృద్ధి అయితే.. హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గే అవకాశం ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు అభిప్రాయపడ్డారు.అన్నివిధాలా అవకాశం..: తెలంగాణలోని ఇతర జిల్లాలతో పోలిస్తే.. వరంగల్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. హైదరాబాద్‌తో పోటీపడే అవకాశం కేవలం వరంగల్‌కే ఉంది. ఇక్కడ ట్రైన్ కనెక్టివిటి కీలకంగా మారింది. సౌత్, నార్త్ ఇండియాను కలిపే మార్గం వరంగల్ నుంచే వెళ్తుంది. కాజీపేట జంక్షన్ మీదుగా ఢిల్లీ, ముంబయి వంటి నగరాలకు రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. రోడ్లు, వరంగల్ నుంచి ఎక్కడికైనా వెళ్లేలా రోడ్ల కనెక్టివిటీ ఉంది. ముఖ్యంగా వరంగల్ నుంచి హైదరాబాద్‌కు ఇప్పుడు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చు. అటు ఏపీలోని విజయవాడ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు వరంగల్ నుంచి రోడ్డు మార్గాల ద్వారా త్వరగా చేరుకోవచ్చు. గత పదేళ్లలో ఊహించని స్థాయిలో రోడ్ల అభివృద్ధి జరిగింది. ఇది వరంగల్ నగర అభివృద్ధికి బాటలు వేస్తోంది. నీరు,వనరులు..: చెరువులకు పెట్టింది పేరు వరంగల్ జిల్లా. ఇక్కడ కీలక ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. కాబట్టి నీటి కొరత అనే మాటలేదు. ఇక భూములు కూడా భారీగా ఉదుబాటులో ఉన్నాయి. ఏదైనా కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చినా.. కీలకమైన భూమి, నీరు, కరెంట్ అందుబాటులో ఉన్నాయి. వరంగల్ నగరంలో ఏ స్థాయి వారైనా నివాసం ఉండటానికి అనుకూలంగా ఉంటుంది. ఎయిర్‌పోర్ట్..: వరంగల్ నగరానికి రైలు, రోడ్డు మార్గాలు బలం అయితే.. ఎయిర్‌పోర్ట్ లేకపోవడం బలహీనంగా మారింది. అందుకే రేవంత్ సర్కారు మామునూరు విమానాశ్రయంపై ఫోకస్ పెట్టింది. దీన్ని మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇటీవల మంత్రి పొంగులేటి.. ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై ఆరా తీశారు. భూసేకరణ పూర్తయితే పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే.. రైలు, రోడ్డు, విమాన మార్గాలు అందుబాటులో ఉంటాయి.ఏపీలో మాదిరిగా..: పొరుగున ఉన్న ఏపీలో రాజధాని విషయంలో గందరగోళ పరిస్థితులు ఉన్నా తెలంగాణలో అటువంటి సమస్య లేదు. కానీ.. ఏపీలో పెద్ద నగరాలు ఉన్నాయి. ముఖ్యంగా విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు వంటి నగరాలు ఉన్నాయి. వాటిల్లో గుంటూరు మినహా.. అన్నిచోట్ల ఎయిర్‌పోర్ట్‌లు ఉన్నాయి. కానీ.. తెలంగాణలో పెద్ద నగరం అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే ఉంది. వేరేచోట్ల ఎయిర్‌పోర్టులు కూడా లేవు. దీంతో సెకెండ్ క్యాపిటల్‌గా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పొంగులేటి సమీక్ష.. రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై తాజాగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగు రోడ్లు, భద్రకాళి చెరువు అభివృద్ధి, విమానా శ్రయ నిర్మాణం తదితర అంశాలపై ఆయన చర్చించారు.

# మంత్రిపై చీటింగ్ కేసు పెట్టాలి

**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420చీటింగ్ కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చే ఏడాదైనా ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో బాగంగా ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బెల్ట్‌షాప్‌లను తొలగించాలనే మహిళల అభ్యర్థన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ అధిష్టానానికి ఈ విషయం చెప్పి బెల్ట్‌షాప్‌లు లేకుండా చేస్తామని ముత్తారం వేదికగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. గత 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏం అభివృద్ధి పనులు చేశారో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తాము ప్రభుత్వ పనితీరును వైఫల్యాలను ప్రశ్నిస్తే కింది స్థాయి నాయకులతో దూషించేలా మాట్లాడించడం, తన సామాజిక వర్గ నాయకులతోనే తనపై దాడులు చేయించడం సరికాదని, మంథని అభివృద్ధిపై ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని మాట్లాడిన మంత్రి ఆనాడు ఎమ్మెల్యేగా ఇరిగేషన్ అధికారులతో సాధారణంగానే రివ్యూచేశానని, ఆ ప్రాజెక్టు పేరుతోనే తాము అధికారంలోకి వస్తామని మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. ఓడేడు వంతెనపై ఆనాడు ప్రభుత్వంపై నిందెలు మోపిన మంత్రి ఈనాడు తమ ప్రభుత్వం అధికారంలోనే ఉంది కదా ఇప్పుడు ఓడేడ్ బ్రిడ్జి ఎందుకుపూర్తిచే యించడం లేదన్నారు. అలాగే కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం కేవలం రూ.4కోట్ల నిధులు మంజూ రీచేయలేకపోతున్నారని, ఈ రహదారి నిర్మాణంతో భూపాలపల్లి వెళ్లేందుకు దూరభారం




తగ్గుతుందని ఆయన వివరించారు. ఏడాది కాలంలో అనేకం చేస్తామని మభ్యపెట్టి ఒక్క అభివృద్ది పనిచేయాలని అసమర్థుడు మంథని ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420కేసు నమోదు చేయాలని పోలీసులకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరుగుతుందని పోలీసులు స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ పాత్రికేయల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు యెగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, ఆరేపల్లి కుమార్, మాచిడి రాజు గౌడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయికి ఎంపికైన కమాన్ పూర్ విద్యార్థి

**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించుచున్న జే వర్షిత 9వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనకు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి లో జరుగుతున్న ప్రదర్శనలో కమాన్ పూర్ విద్యార్థి వర్షిత ఇంటలిజెంట్ హెల్మెట్ లకు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. చివరి రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక జరగగా కమాన్ పూర్ విద్యార్థిని ప్రదర్శన ఆకర్షణగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. కమాన్ పూర్ విద్యార్థి ఎంపిక కావడాన్ని మండల విద్యాధికారి ఐ విజయకుమార్ జై వర్షిత గైడ్గా వ్యవహరించిన పి సతీష్ ఉపాధ్యాయుని అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో రాణించి కమాన్ పూర్ పాఠశాల పేరును పేరు ప్రఖ్యాతలుగాంచాలని విజయ్ కుమార్ కోరారు. అలాగే వర్షిత ఉపాధ్యాయులు అభినందించారు.

# సీవరేజ్ స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** మరికొన్ని ఎస్టీపీలను ప్రారంభించేందుకు హైదరాబాద్ జలమండలి సిద్ధమవుతోంది. జనవరి నాటికి 9 ఎస్టీపీలు ప్రారంభించాలని యోచిస్తోంది. ఇప్పటికే 11 ఎస్టీపీలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. కొత్త ఎస్టీపీల ప్రారంభంతో మూసీ నీటి ప్రక్షాళనలో మరో అడుగు ముందుకు పడినట్లు అవుతుంది.రానున్న జనవరి నాటికి హైదరాబాద్ నగరంలో మరికొన్ని సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు(ఎస్టీపీ) అందుబాటులోకి రానున్నాయి. ఆ దిశగా జల మండలి అడుగులు వేస్తోంది. పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసేలా కార్యాచరణను సిద్ధం చేసింది. నగరంలో మరో 9 ఎస్టీపీలు నిర్మాణ దశలో ఉన్నాయి.ఈ నిర్మాణలపై ఇటీవలే జల మండలి ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఎస్టీపీలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని.. జనవరి నాటికి పనులు పూర్తి అవ్వాలని ఆదేశించారు. సరిపడా కార్మికులను ఈ ఎస్టీపీల నిర్మాణానికి కేటాయించాలని నిర్మాణ సంస్థకు కూడా సూచించారు. వివిధ దశల్లో పనులు పూర్తి చేయడానికి నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి కాకపోతే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఎస్టీపీల నిర్మాణంలోని వివిధ దశల పనులు అవకాశం ఉన్నంత వరకు సమాంతరంగా జరగాలని ఎండీ అశోక్ రెడ్డి సూచించారు. అనుకున్న సమయానికి ఎలెక్ట్రో మెకానికల్ ఈక్విప్మెంట్ సమకూర్చుకోవాలని? ఇందుకు గానూ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రెండు షిఫ్టుల్లో పనులు జరగాలని సూచించారు. ఎస్టీపీల నిర్మాణంలో భద్రత విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండొద్దని పేర్కొన్నారు. కార్మికులు కచ్చితంగా భద్రతా పరికరాలను వినియోగించేలా చూడాలని చెప్పారు. ఎస్టీపీల నిర్మాణం జరుగుతున్న ప్రదేశాల్లో తగు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టుల్లో నిర్మిస్తున్న వాటిల్లో.. ఇప్పటికే 11 ఎస్టీపీలు ప్రారంభమయ్యాయి. మరో 9 ఎస్టీపీలు నిర్మాణం దశలో ఉన్నాయి. వీటిలో డిసెంబర్ లో పాలపిట్ట, వెన్నల గడ్డ ఎస్టీపీలు పూర్తి కావాలన్నారు. జనవరిలో అంబర్ పేట్, ముల్లకత్వ చెరువు, శివాలయ నగర్, నలగండ్ల, అత్తాపూర్, రెయిన్ బో విస్తా, రామ చెరువు దగ్గర నిర్మిస్తున్న ఎస్టీపీలు ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు.నిరంతర పకడ్బందీ పర్యవేక్షణతో 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మాట్లాడిన ఆయన? "సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ – హైదరాబాద్" లక్ష్యంగా 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రారంభించామని 70 రోజులు పూర్తయిందన్నారు. ఇప్పటి వరకు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని 50 శాతం చేరుకున్నట్లు తెలిపారు. బుధవారం నాటికి 12673 ప్రాంతాల్లో 1602 కిలోమీటర్ల మేర సీవరేజ్ పైపు లైన్, 1.22 లక్షల మ్యాన్ హోల్లలో పూడికతీత పనులు చేసినట్లు చెప్పారు. మురుగు నీటి నిర్వహణలో రోజూవారీగా ఉపయోగించే 220 ఎయిర్ టెక్ మిషన్లు, 146 సిల్ట్ తరలింపు వాహనాలు, సీవరేజ్ సిబ్బందినే ఇందులోనూ వాడుకునేలా కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు.





**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్డు, టార్పాలిన్ కవర్ ఇళ్లు ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ది చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, నేడు కూసుమంచి మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి కూసుమంచి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని మంత్రి తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఎటువంటి ఇబ్బంది రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని, మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీ లకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వ్యాజ్యాలు స్వీకరించొద్దు



**సర్వేలు, మధ్యంతర ఆదేశాలు వద్దు**
**ప్రార్థనా స్థలాల చట్టంపై దిగువ కోర్టులకు సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల యాజమాన్యం, హక్కులను సవాలు చేస్తూ దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించవద్దని సుప్రీంకోర్టు దేశంలోని న్యాయస్థానాలన్నింటినీ ఆదేశించింది. 'తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ కొత్తగా వ్యాజ్యాలు నమోదు చేయవద్దు. ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దు. ఇప్పటికే పెండింగులో ఉన్న పిటిషన్లకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులు లేదా తుది ఆదేశాలు ఇవ్వకూడదు. సర్వేలు జరపాల్సిందిగా ఆదేశించకూడదు' అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు వారణాసిలోని జ్ఞానవాపి వివాదం, మధురలోని కృష్ణ జన్మభూమి వివాదం సహా పలు ప్రార్థనా స్థలాలకు కూడా వర్తిస్తాయి. ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ దేశంలోని కనీసం పది కోర్టుల్లో వ్యాజ్యాలు పెండింగులో ఉన్నాయని కోర్టు దృష్టికి వచ్చింది. 1991వ సంవత్సరపు ప్రార్థనా స్థలాల చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు రిట్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలో జస్టిస్ సంజరు కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే.'ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సి ఉంది. చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 4ను పరిశీలించాలని మేము అంటుంటే ఇతర కోర్టులు ఎలా జోక్యం చేసుకుంటాయి? ఈ కేసు మా ఎదుట పెండింగులో ఉండగా, దానిని మేము పరిశీలిస్తున్న సమయంలో ఏ ఇతర కోర్టు అయినా దానిని చేపట్టడం సమంజసం, న్యాయసమ్మతం అవుతుందా?' అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. చట్టం పరిధిని తాము పరిశీలిస్తున్నామని, ఈ దశలో సర్వే నిర్వహించడం సహా ఎలాంటి తుది ఆదేశాలు జారీ చేయరాదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి విచారణ తేదీ వరకూ మధ్యంతర లేదా తుది ఆదేశాలు జారీ చేయవద్దని నిర్దేశించారు. కొన్ని సూత్రాలను నిర్దేశిస్తూ ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు అమలులో ఉన్నప్పుడు సివిల్ కోర్టులు సుప్రీంకోర్టుతో పోటీ పడకూడదని విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాధన్ వ్యాఖ్యానించారు. కాగా వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్న 18 కేసుల విచారణ సుప్రీంకోర్టు ఆదేశాలతో నిలిచిపోతుంది. ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేంద్రం అభిప్రాయం తీసుకోకుండా ఎలాంటి నిర్ణయానికి రాలేమని తెలిపింది. 1947 ఆగస్ట్ 15వ తేదీ తర్వాత ప్రార్థనా స్థలాల మత స్వభావంలో మార్పులు చేయడాన్ని 1991వ సంవత్సరపు చట్టం నిషేధిస్తోంది. మొఘలుల పాలనలో అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి మసీదులు నిర్మించారని హిందూత్వ వాదులు ఆరోపించారు. ఆయా ప్రదేశాలను తిరిగి హిందూ సంస్థలకు అప్పగించాలంటూ పలు కోర్టుల్లో వారు పిటిషన్లు దాఖలు చేశారు.

## మాజీ ఎమ్మెల్యేతో సహా నలుగురికి ఈడీ నోటీసులు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** భూదాన్ భూముల వ్యవహారంలో ఓ మాజీ ఎమ్మెల్యే సహా నలుగురుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలంటూ అందులో పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్‌కుమార్‌ను ఈడీ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేతోపాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. ఐఏఎస్ అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ రెవెన్యూ పరిధిలోని 17వ సర్వే నంబర్‌లో 386 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదే సర్వేనంబర్‌లోని ప్రైవేట్ భూమి 26 ఎకరాల్లో మెరుగు గోపాల్ యాదవ్ వెంచర్ వేసి సీలింగ్ ల్యాండ్‌ను కూడా కలుపుకున్నాడు. అయితే తమ భూమిలో గోపాల్ యాదవ్ వెంచర్ వేశాడని పలువురు రైతులు ఆరోపిస్తూ అప్పటి కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నామని, తమ పేరిట పట్టాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోలేదు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో ఈ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు ఈడీ రంగంలోకి దిగింది.

## వైసీపి నాయకుడు అవినాష్‌రెడ్డి అరెస్టు

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** కడప పార్లమెంట్ సభ్యుడు, వైసీపీ నాయకుడు అవినాష్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. సాగు నీటి సంఘాల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని పలు మండలాలలో వైసీపీకి చెందిన రైతులకు నో డ్యూస్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ రైతులతో పాటు అవినాష్ రెడ్డి వేముల తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ అప్పటికే టీడీపీకి చెందిన రైతులు ఉండడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముందుజాగ్రత్తగా పోలీసులు అవినాష్ రెడ్డిఅదుపులోకి తీసుకొని వేముల పోలీస్‌స్టేషన్‌కు అక్కడి నుంచి పులివెందులకు తరలించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్న రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని భావించి రైతులకు నో డ్యూస్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయడానికి వస్తే పరాభవం ఎదురవుతుందనే భయంతో పోలీసులను అడ్డుపెట్టుకుని దద్దమ్మ రాజకీయాలు ఆడడం సిగ్గుగా లేదాని ప్రశ్నించారు. అధికారులను అడ్డం పెట్టుకొని తప్పుడు రాజకీయాలు చేయడం క్షమించరాని తప్పని పేర్కొన్నారు . ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం లేకపోతే సాగునీటి సంఘాలకు నామినేటెడ్ పదవుల మాదిరి చేసుకుంటే సరిపోయేదని. ఈ మాత్రం దానికి ఎన్నికలని పేరు పెట్టడం దేనికని ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని వెల్లడించారు.

## వీరభద్ర స్వామి ఆలయ నూతన చైర్మన్ గా కొర్ను రవీందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



**మహబూబాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద దేవాలయం కురవి మండలంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయ మండపంలో అట్టహాసంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేయించారు. సభ్యులు అందరు ప్రతిజ్ఞ చేశారు. సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ చైర్మన్ ను ఎన్నుకున్నారు.అనంతరం ఆలయ చైర్మన్ గా దేవస్థానం సన్నిధిలో గల చైర్మన్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేదాఆశీర్వాదాలతో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన కొర్ను రవీందర్ రెడ్డి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు,గ్రామ ప్రజలు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,చందు నాగన్న,నజీర్, ఇరుగు వెంకన్న,ఉపేందర్, కోర్ను కృష్ణారెడ్డి,నూకల మల్లయ్య దిలీప్,జనార్ధన్,మాజీ జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి,గుండ్రాతిమడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,తదితరులు ఘనంగా సత్కరించారు.

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13: :** అసెంబ్లీ పరిధిలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందే విధంగా అధికారులు, మంత్రి చర్యలు తీసుకోవాలి అని సి పి ఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం అర్బన్ సి పి ఎం పార్టీ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీ ఆర్ స్ పరిపాలన కాలంలో నిజాయితీగా ఇండ్లు స్థలాలు లేని వారికి న్యాయం జరగలేదు అని, ఇప్పుడు కొత్త కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా అర్హులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు పేరుతో 10 సంవత్సరాలు కాలయాపన చేశారని, ఖమ్మం అసెంబ్లీ పరిధిలో 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి చివరికి 3 వేల ఇళ్లు ఇవ్వలేదు అని ఆరోపించారు. ఇప్పుడు ఖమ్మం పరిదిలో 20 వేల మంది ఇండ్లు స్థలాలు లేని వారు వున్నారు అని, సర్వే చేస్తే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది అని తెలిపారు. రఘునాథ్ పాలెం లో ఇండ్లు స్థలాలు ఇస్తామని చెప్పి చివరికి ఆ స్థలాలు కోర్టు పరిధిలో వున్నాయి అని చెప్పి అధికారులు చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు. ఇప్పుడు వెంటనే ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఐదు లక్షల పథకం పకడ్బందీగా సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని, రాజకీయాలకు అతీతంగా పేదలకు ఈ పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమాజంలో జిల్లా నాయకులు %ాఖ% మీరా సాహిబ్, మండల కార్యదర్శి బి ఉపేంద్ర, నాయకులు గోవిందా, నాగేశ్వరరావు, మధు, శ్రీనివాసురావు తదితరులు పాల్గొన్నారు

## క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని వైద్య సిబ్బంది సూచించారు. శుక్రవారం కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో పలువురికి క్షయ వ్యాధి పరీక్షలను ఎస్ టి ఎస్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ శారద నిర్వహించారు. మొత్తం 80 మందికి పరీక్షలను నిర్వహించారు. అలాగే ఆ శాంపిళ్లను జిల్లా ప్రభుత్వ ఆర్ఎన్టిసిపి లేబుల్లో మరియు సిబిఎన్ ఎ ఎ టి మిషన్లలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ కాకపోతే ఎక్సరే పెద్దపల్లి మెయిన్ హాస్పిటల్ కు నిక్షయ్ శివీర్ కు ప్రభుత్వ వాహనంలోపంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 14న నాగారం గ్రామంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరెడ్డి హెచ్ ఎస్ రాజేశ్వరి ఏఎన్ఎంలు బాల భారతి శ్రీలత శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్షా అభియాన్ సిబ్బంది సమ్మె

**వికారాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎనిమిది రోజులుగా సమ్మె బాటపట్టారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన దీక్ష చేస్తున్నారు ఉద్యోగులు. సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతుగా పీఆర్టీయూ నాయకులు దీక్షలో పాల్గొన్నారు . సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం నేరవేర్చాలని ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు సమానం పనికి సమాన వేతనం తో పాటు పే స్కైల్, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, ఆడ బిడ్డలు వారం రోజులుగా రోడ్డు పై కూర్చొని ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి పై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఎప్పటికైనా తమను రెగ్యులర్ చేస్తారని మహిళా ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సింగరేణి క్వార్టర్సు స్వచ్ఛందంగా ఖాళీ చేయండి కౌన్సిలింగ్ కు సహకరించండి: ఆర్ జీవన్ జీఎం

**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** గోదావరిఖని సింగరేణి ఏరియా 1లోని శివాజీ నగర్, హనుమాన్ నగర్ క్వార్టర్స్ లో నివసిస్తున్న 19 మంది సింగరేణి ఉద్యోగులు మళ్లీ హైకోర్టును ఆశ్రయించారు. వారు హైకోర్టులో ద్వారా తమ అడ్వకేట్ ద్వారా ఒక వారంలో నివాస యోగ్యమైన క్వార్టర్ తీసుకుంటామని తెలిపినారు. ఈ ప్రకారం, వారికి వెంటనే క్వార్టర్ అలాట్మెంట్ చేయబడుతుంది. అయినప్పటికీ, వారు ఈ నెల చివరికి అనగా అనగా తేదీ అన.31.12.2024 వరకు సమయం ఉన్నదని ప్రచారం చేస్తున్నారు.కానీ, ఈ విషయంపై స్పష్టతనిస్తూ, తేదీ.14.12.2024, సాయంత్రం 4:30 గంటలకు వారికి ఆర్జివన్ జిఎం ఆఫీస్ నందు డీజీఎం (పర్సనల్) ఆఫీస్ వద్ద క్వార్టర్ కౌన్సిలింగ్ ద్వారా క్వార్టర్ అలాట్మెంట్ చేయబడుతుంది.అందుకను గుణంగా, వారు వెంటనే రేపు క్వార్టర్ కౌన్సిలింగ్‌కు హాజరై, క్వార్టర్ తీసుకుని ప్రస్తుతం ఉన్న క్వార్టర్ను ఖాళీ చేయవలసిందిగా సింగరేణి యాజమాన్యానికి సహకరించాలని కోరడమైనది.ఒకవేళ వారు క్వాటర్ తీసుకొని యెడల హైకోర్టుకు సింగరేణి మేనేజ్మెంట్ ఈ విషయాన్ని నేవేదిస్తుంది.

కీలక అప్‌డేట్ వచ్చింది. అనర్హ?ల పెన్షన్లు ఏరివేతకు రంగం సిద్ధమైంది. పెన్షన్లను తనిఖీ చేసేందుకు పైలట్ ప్రాజెక్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం అడుగు ముందుకేసింది. పైలట్ ప్రాజెక్ట్‌గా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఒక్కో సచివాలయాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. పెన్షన్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అనర్హుల ఏరివేతకు ముందడుగు వేసింది. ఈ మేరకు సెర్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) జి.వీరపాండియన్ సర్క్యులర్ జారీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ పెన్షనర్లను వెరిఫికేషన్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. పెన్షనర్ల వాస్తవ అర్హత స్థితిని నిర్ధారించడానికి పైలట్ ప్రాతిపదికన.. ఒక గ్రామం/వార్డు సెక్రటేరియట్‌లో పెన్షన్‌ల ధృవీకరణ చేయనున్నట్లు వివరించారు. సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం

నియమించాలి. వెరిఫికేషన్ సిబ్బంది ఎంపిక చేసిన మండలంలో గతంలో పనిచేసి ఉండకూడదు. 3. ఎంపీడీవోలు/మునిసిపల్ కమిషనర్లు వెరిఫికేషన్ అధికారులు/సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుంది. ఒక బృందానికి 40 మందిని కేటాయించాలి. ఎంపిక చేసిన సచివాలయంలో పెన్షనర్ల సంఖ్య ఆధారంగా బృందాలను ఏర్పాటు చేయాలి. బృందంలో మండల స్థాయి అధికారి, సంబంధిత గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగి ఉండాలి. వెరిఫికేషన్ అధికారి, సిబ్బంది వివరాలను ఎంపీడీవో/మున్సిపల్ కమిషనర్ లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలి. 4. వెరిఫికేషన్ అధికారి మొబైల్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. సిబ్బంది పెన్షనర్ ఇంటికి వెళ్లి ప్రశ్నపత్రం ప్రకారం వివరాలను వెరిఫై చేయాలి. ఆపై వాటిని మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. పెన్షనర్ ఫోటో, ఆధార్ అథెంటికేషన్ రసీదు వస్తుంది. దానికి వెరిఫికేషన్ అధికారి మొబైల్ యాప్‌లో ఆయన/ఆమె వివరాలను సబ్మిట్ చేయాలి. 5. ఫిజికల్ ఫీల్డ్ వెరిఫికేషన్ ఒక రోజులోపు పూర్తి చేయాలి. 6. డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిజికల్ ఫీల్డ్ వెరిఫికేషన్‌కు హాజరవుతారు. వెరిఫికేషన్ ప్రక్రియను సమన్వయం చేస్తారు. 7.సంబంధిత విభాగానికి చెందిన డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీవో)లు వెరిఫికేషన్ ప్రక్రియను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తారు. పింఛనుదారుల వాస్తవ స్థితిని పర్యవేక్షిస్తారు. 8. పైలట్ వెరిఫికేషన్ డిసెంబర్ 10లోగా.. అంతకంటే ముందుగానే పూర్తి చేయాలి

ఒక ప్రభుత్వానికి చిన్న సమయమే కావచ్చు. కానీ ప్రజలకు మాత్రం అది ఎక్కువ సమయమే అవుతుంది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే... ఎందుకంటే గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి బేరీజు వేసుకుంటారు. ఆ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల్లో జనం ఇస్తున్నది అత్తెసరు మార్కులేనని చెప్పాలి. మద్యం దుకాణాలను ప్రయివేటు పరం చేయడంతో పాటు అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చి మందుబాబులకు కొంత ఊరట కలిగించారు. ఉచిత ఇసుక విధానం అమలు చేసింది. అలాగే అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చి పేదల కడుపు నింపే ప్రయత్నంలో కొంత సక్సెస్ అయ్యారు. అయితే ఆరు నెలల నుంచి గత ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు తప్పించి తాము అమలు చేయాల్సిన హామీల గురించి మాత్రం మాట్లాడటం లేదు. నెలకు ఆడబిడ్డకు పదిహేను వందల రూపాయలు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, రైతు కు పెట్టుబడి సాయం, విద్యార్థులకు వసతి దీవెన వంటివి మాత్రం అమలు చేయలేదు. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్ ఒక క్యాలెండర్ ను రూపొందించుకుని దాని ప్రకారం ఖచ్చితంగా ఆ డేట్ కు మాత్రం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేవారు. వివిధ పథకాల కింద లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు లబ్ది పొందిన ఇల్లు ఉందంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. కానీ ఇప్పుడు ఆరు నెలల నుంచి నగదును జమ చేయడం



లేదు. కేవలం పింఛను మొత్తాన్ని నేరుగా లబ్దిదారులకు అందచేస్తున్నారు. అలాగే మొన్నఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి సంబంధించి సొమ్మును జమ చేశారు. అంతే తప్ప మరే పథకం గ్రౌండ్ చేయలేదు. దీనికి ప్రధాన కారణం..ఖజానా ఖాళీ అని చెబుతున్నారు. గత ప్రభుత్వం చేసినఅప్పులకు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని పదే పదే చెబుతున్నారు. కానీ ప్రజలు గత ప్రభుత్వం చేసిన అప్పులను పట్టించుకోరు. ఇప్పుడు ఏం చేశారన్నదే వారికి కావాల్సింది. ఇక వాలంటీర్లకు పదివేల రూపాయల నెల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీ కూడా అమలుకు నోచుకోలేదు. కనీసం సూపర్ సిక్స్ హామీలను ఎప్పుడు అమలు పరుస్తామన్న తేదీలను కూడా ప్రభుత్వం చెప్పలేనిపరిస్థితుల్లో ఉంది. ఒకవైపు డబ్బులు లేవంటూనే మరొక వైపు రాజధాని అమరాతి నిర్మాణం కోసం పెద్దయెత్తున నిధులను వెచ్చించడం, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు ఆమోదం తెలపడం వంటివి కూడా విమర్శలకు కారణమయ్యాయి. ఇది పేదల ప్రభుత్వం కాదన్న అభిప్రాయం నెలకొల్పేలా కూటమి ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని చెప్పకతప్పదు. ఇప్పటికైనా సంక్షేమ పథకాలపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టకపోతే ప్రజల్లో వ్యతిరేకత పెరిగే అవకాశముంటుందని విశ్లేషకులు సయితం హెచ్చరిస్తున్నారు.

## వీఆర్సీ సెంటర్ల నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

### అన్నదాతలకు అండగా వైకాపా ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు: అన్నదాతలకు అండగా వైకాపా ర్యాలీని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ తదితరులు హాజరయ్యారు.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద ఏడాదికి 13,500 ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే. -రైతులు చెల్లించాల్సిన ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వమే చెల్లించింది. పెట్టుబడి సాయం పేరుతొ రైతులను చంద్రబాబు దగా చేస్తున్నారు. ఎరువులు కూడా టీడీపీ కార్యకర్తలు, వారీ సానుభూతి పరులకు మాత్రమే ఇస్తున్నారు. ఉచిత పంటల భీమా పథకాన్ని కొనగించాలని అన్నారు.

రూరల్ ఇంచార్జి అనం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులను మోసం చెయ్యడం నా నైజం అని చంద్రబాబు మరోసారి నిరూపించారు. యూరియా, ఎరువుల కోసం ప్రభుత్వం ముందు గానే డబ్బులు కట్టించుకోవడం దారుణం. ప్రభుత్వం వచ్చింది ఆరు మాసాలైనా.. ఇంతవరకు పెట్టుబడి సాయం ఇవ్వలేదు. రైతులను మోసం చేస్తే పుట్టగతులు ఉండవని చంద్రబాబుకి తెలిసినా.. హామీలను అమలు చెయ్యకపోవడం దారుణం. ఉచిత పంటల భీమాను అమలు చెయ్యాలని అన్నారు.

## నష్టపరిహారం అందలేదని భూనిర్వాసితుడి సెల్ఫీ ఆత్మహత్య

### డిప్యూటీ కలెక్టర్ వల్లే ఆత్మహత్య

**నెల్లూరు,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం చేవూరు గ్రామానికి చెందిన నక్కల వినోద్ అనే రైతు సెల్ఫీ విడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోర్టు కు భూములు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా తనకు పరిహారం లభించక పోవడం ఇటీవలే ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి పార్టీలో చేరినా తన భూమికి పరిహారం డబ్బులు ఇవ్వకుండా డిప్యూటీ కలెక్టర్ పద్మావతీ అడ్డుకున్నారని ఆరోపించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు కూడా తనకు న్యాయం చేయలేదని తాను చనిపోతున్నా అని ఈ విషయాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి చేరాలని సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు....

# ఆపరేషన్ గరుడలో దిమ్మ తిరిగే నిజాలు

విశాఖపట్టణం,: ఈ ఏడాది మార్చిలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ 'ఆపరేషన్ గరుడ' చేపట్టి విశాఖపట్నం పోర్టులో 25 టన్నుల ఇనాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ ఉన్న కంటైనర్‌ని స్వాధీనం చేసుకుంది.డ్రైడ్ ఈస్టులో డ్రగ్స్ సబ్‌స్టాన్స్ ఉన్నట్లు అనుమానం ఉందని, అందుకే ఈ కంటైనర్‌ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు అప్పుడు సీబీఐ పేర్కొంది.ఎనిమిది నెలల తర్వాత.. అంటే డిసెంబర్ మొదటి వారంలో ఈ కంటైనర్‌లో ఉన్నది కేవలం ఇనాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ మాత్రమేనని, డ్రగ్స్ కాదని విశాఖ కోర్టు (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ కోర్టు)కు సీబీఐ రిపోర్టు అందించింది.దీని ఆధారంగా ఆ కంటైనర్‌ను విడుదల చేసినట్లు విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ చెప్పారు.ఈ కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ కలిపివున్నట్లు అనుమానిస్తున్నామని, అందులో భాగంగానే కంటైనర్‌ను సీజ్ చేసినట్లు మార్చి 21న విడుదల చేసిన ప్రకటనలో సీబీఐ పేర్కొంది.ఎనిమిది నెలల తర్వాత, ఆ కంటైనర్‌లో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లు లేవని, కేవలం డ్రైడ్ ఈస్టేనని కోర్టుకు సమర్పించిన పత్రాల్లో పేర్కొంది. పోర్టులో డ్రైడ్ ఈస్ట్ కంటైనర్‌లో డ్రగ్స్ అనవాళ్లు ఉన్నట్లు అనుమానించామని, ఆ తర్వాత శాంపిల్స్‌ను పరీక్షకు పంపగా.. వాటిలో డ్రగ్స్ అవశేషాలేమీ లేవని రిపోర్టు వచ్చినట్లు కోర్టుకు ఇచ్చిన నివేదికలో సీబీఐ పేర్కొంది.డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1985 ప్రకారం 2024 మార్చి 22న కేసు (బీ/బ 52-ం) నమోదు చేసి కంటైనర్ నుంచి సేకరించిన 100 శాంపిల్స్‌ను పరీక్షల కోసం పంపించాం. దీనికి సంబంధించిన ఫలితాలను దిల్లీలోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (సీఎఫ్ఎస్ఎల్) జూన్ 21న అందజేసింది. ఇందులో ఎటువంటి నార్కోటిక్ డ్రగ్స్ కానీ, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ కానీ లేవని పేర్కొంది" అని సీబీఐ విశాఖ ఎన్డీపీఎస్ కోర్టుకు తెలిపింది.ఆ తర్వాత, సీజ్ చేసిన కంటైనర్‌ను సంధ్య ఆక్వాకు అప్పగించాలని కోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు, సంధ్య ఆక్వా కంపెనీకి అప్పగించినట్లు విశాఖ కస్టమ్స్ అధికారులు తెలిపారు."సీబీఐ విచారణ ముగిసింది. కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో ఎలాంటి డ్రగ్ సబ్‌స్టాన్స్ ఉన్నట్లు తేలలేదని సీబీఐ కోర్టుకు సమర్పించిన క్లోజర్ రిపోర్టులో పేర్కొంది. దాంతో మేం కంటైనర్‌ని విడుదల చేశాం" అని విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపాల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ తెలిపారు.ఏపీలో ఎన్నికల హడావుడి ఉన్న సమయంలో.. అంటే, ఈ ఏడాది మార్చి 21న విశాఖ పోర్టులో 25 టన్నుల డ్రగ్స్ దొరికాయంటూ వార్తలు గుప్పుమన్నాయి. ఆ తర్వాత రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా విశాఖలో దొరికిన అనుమానిత డ్రగ్స్ కంటైనర్ పైనే చర్చ జరిగింది.మరోవైపు రాజకీయ పార్టీలు ఈ కంటైనర్ మీదంటే, మీదంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నాయి.ఆ కంటైనర్‌ను ఆర్డర్ చేసిన సంధ్య ఆక్వా కంపెనీ ప్రతినిధులు మాత్రం తమకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.బ్రెజిల్‌లోని డ్రైడ్ ఈస్ట్ సప్లై చేసే కంపెనీకి విశాఖపట్నంలోని సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ 25 టన్నుల డ్రైడ్ ఈస్ట్‌ను విశాఖకు డెలివరీ చేయాలంటూ ఆర్డర్ పెట్టింది. ఈ ఏడాది జనవరి 14న బ్రెజిల్ నుంచి బయలుదేరిన కంటైనర్ మార్చి 16న విశాఖ చేరుకుంది. బ్రెజిల్ నుంచి ఒక్కో బ్యాగు 25 కేజీల చొప్పున 1000 బస్తాలతో డ్రైడ్ ఈస్ట్ ఉన్న కంటైనర్ విశాఖకి చేరుకుంది. అయితే, ఈ కంటైనర్‌లో డ్రగ్స్ ఉన్నట్లు ఇంటర్‌పోల్ నుంచి తమకు సమాచారం అందిందని సీబీఐ పేర్కొంది.విశాఖ పోర్టుకు మార్చి 16న కంటైనర్ (ఎస్ఈకేయూ-4375380) చేరుకుంది. సీబీఐ ఈ కంటైనర్‌ను చెక్ చేసి.. దానిలో "డ్రగ్స్ కలిపి ఉన్నట్లు అనుమానాలున్నాయని" పేర్కొంటూ ఈ కంటైనర్‌ను సీజ్ చేసింది. విశాఖలోనే సిరిపురం అడ్రస్‌లో ఉంటున్న సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ ప్రతినిధులను పిలిచి వారి ఎదుటే పరీక్షలు నిర్వహించి.. అనుమానస్పద పదార్థాలను తాము "గుర్తించామని" చెప్తూ సీబీఐ ఈ కంపెనీపై కేసు నమోదు చేసింది.బ్రెజిల్‌లోని సాంటోస్ పోర్ట్ నుంచి విశాఖ చేరుకున్న కంటైనర్‌లో ఒక్కొక్కటి 25 కిలోల బరువున్న 1,000 బస్తాల డ్రైడ్ ఈస్ట్‌తో మిక్స్ చేసిన డ్రగ్స్ ఉన్నాయని అనుమానిస్తున్నట్లు సీబీఐ అధికారులు తెలిపారు.నార్కోటిక్స్ డిటెక్షన్ మెకానిజమ్‌లను ఉపయోగించి చేపట్టిన ప్రాథమిక పరీక్షల్లో ఈ కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ కలిపి ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు సీబీఐ మార్చి 21న విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది."మాకు సమాచారం అందగానే కంటైనర్‌ని సీజ్ చేసి కేసు నమోదు చేసి 100 నమూనాలు సేకరించాం. వాటిని సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించాం" అని సీబీఐ ఆ ప్రకటనలో తెలిపింది.ఆ శాంపిల్స్ ఫలితాలే 21 జూన్ లో సీబీఐకి అందగా.. వాటి ఆధారంగా కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్టులో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లు లేవని చెప్తూ సీబీఐ విశాఖపట్నం (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) కోర్టుకు తెలిపింది.కంటైనర్‌ను పట్టుకున్నప్పటి నుంచి విశాఖ కోర్టుకు నివేదిక అందించడానికి మధ్య ఎనిమిది నెలల కాలం గడిచింది. ఎన్నికల సమయం కావడంతో సీబీఐ సీజ్ చేసిన ఈ కంటైనర్ అంశంపై వైఎస్సార్‌సీపీ, టీడీపీ మధ్య పొలిటికల్ వార్ నడిచింది.సంధ్య ఆక్వా కంపెనీ ఎండీ కూనం వీరభద్రరావు, సీఈవో కోటయ్య చౌదరికి బీజేపీ, టీడీపీ నేతలతో సంబంధాలున్నాయని వైసీపీ అరోపించింది. ఇదే సమయంలో వీరిద్దరికీ వైసీపీతో లింకులున్నాయని టీడీపీ, బీజేపీలు ఆరోపించాయి.

## రైతులకు అన్యాయం చేసిన వైకాపా నేతలు

**కాకినాడ,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** వైసీపీ పాలనలో కాకినాడ సెజ్, సీపోర్టును గన్ పెట్టి బెదిరించి లాక్కున్నారని, వాటాలుగా విభజించి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన బినామీలకు ధారాదత్తం చేసి రైతులకు అన్యాయం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ఎన్ వర్మ ఆరోపించారు.. కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెజ్ కోసం సేకరించిన 2వేల ఎకరాల డీనోటిఫికేషన్ భూమిలో 14 ఎకరాల భూమిని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కొనుగోలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం రైతులకు ఏవిధంగా న్యాయం చేయనుందో తెలియజేసేందుకు వైసీపీ నేతలు దాడిశెట్టి రాజా, వంగాగీత, కురసాల కన్నబాబులకు తాను చాలెంజ్ చేసినా స్వీకరించలేదన్నారు. సీఎం చంద్రబాబు ఎప్పుడు రైతుల పక్షాన ఉంటారని, పరిహారం చెల్లించేందుకు త్వరలోనే కమిటీచేసి దోషులను శిక్షించి రైతులకు న్యాయం చేస్తామన్నారు..ఈమీడియా సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరారాబత్తుల రాజశేఖర్, ఎస్సీ జెడ్ రైతులు పాల్గొన్నారు...

# సింహపురిలో సైలెన్స్ ఎన్నాళ్లు...

**నెల్లూరు,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** నెల్లూరు జిల్లా ఒకప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. తొలి నుంచి కాంగ్రెస్ కు అండగా ఉండే జిల్లా నెల్లూరు జిల్లా. తర్వాత అది వైఎస్సార్ కాంగ్రెస్ కు షిఫ్ట్ అయింది. 2014 ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. 2019 ఎన్నికల్లో అయితే పది స్థానాలకు పదింటిలో ఫ్యాన్ పార్టీ జెండా ఎగిరింది. అయితే అదే 2024 ఎన్నికలకు వచ్చే సరికి రివర్స్ అయింది. నెల్లూరు జిల్లాలో వైసీపీ పూర్తిగా పడకేసింది. కనీసం ఒక్క స్థానంలో కూడా నెల్లూరు జిల్లాలో గెలవలేకపోయింది. పదికి పది స్థానాలను కూటమి పార్టీలే విజయం సాధించాయి. పట్టున్న నెల్లూరు జిల్లాలో ఫ్యాన్ పార్టీ పూర్తిగా వీక్ అయింది. నేతలున్నప్పటికీ జనం మాత్రం అడ్డం తిరిగారు. వైసీపీకి వ్యతిరేకంగా తీర్పు చెప్పారు. పేరున్న నేతలను కూడా జనం పట్టించుకోలేదంటే తేడా భారీగా కొట్టినట్లే. నెల్లూరు జిల్లాలో రెడ్డి సామాజికవర్గం బలంగా ఉంటుంది. గెలుపోటములను శాసించేది ఆ వర్గమే. ఎక్కువ మంది ప్రజాప్రతినిధులుకూడా ఆ వర్గానికి చెందిన వారే. కానీ అదే వర్గం గత వైసీ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం చెందిందని అనుకోవాలి. రెడ్లు అడ్డం తిరగడంతోనే ఇంత దారుణమైన ఫలితాలు వచ్చాయని ఎన్నికల అనంతరం జరిగినవిశ్లేషణలలోఅర్థమయింది. రెడ్డి సామాజిక వర్గంతో పాటు వారి ప్రభావంతో మిగిలిన సామాజికవర్గాలు కూడా కూటమి వైపు నిలిచాయంటారు. అందుకే నెల్లూరు జిల్లాలో ఒక్క చోట కూడా వైసీపీ జెండా ఎగరలేదు. నిజానికి జగన్ నెల్లూరు జిల్లాపై పెద్ద హోప్స్ పెట్టుకున్నారు. తన సొంత జిల్లా అయిన కడప జిల్లా తర్వాత ఎక్కువగా తమ పార్టీని ఆదరించేది నెల్లూరు జిల్లా మాత్రమేనని విశ్వసించారు. కానీ జగన్ అంచనాలు బూమ్ రాంగ్ అయ్యాయి. కానీ ఓడిపోయిన తర్వాత కూడా ఈ జిల్లాపై జగన్ పెద్దగా దృష్టిపెట్టిన దాఖలాలు లేవు. అక్కడ నష్టనివారణ చర్యలు చేపట్టడానికి సిద్ధం కాలేదు. నెల్లూరు జిల్లాలో వైసీపీకి సీనియర్ నేతలకు కొదవలేదు. మేకపాటి కుటుంబం, ఆదాల, నల్లపు రెడ్డి, నేదురుమిల్లి ఇలా చెప్పుకుంటూ పోతే అందరూ ఉద్దండులే. డక్కామొక్కీలు తిన్న నేతలే. తమ నియోజకవర్గాలపై పట్టున్న నేతలే. ముఖ్యమంత్రి జగన్ వద్ద అత్యంత సన్నిహితులుగా ఉన్నవారే. నియో జకవర్గాల అభివృద్ధి విషయంలో పట్టుబట్టి నిధులను సాధించుకునే స్థాయి ఉన్న నేతలు. నేరుగా ముఖ్యమంత్రితో పాటు సంబంధిత శాఖ మంత్రులను కలసి ఉత్తర్వులను విడుదల చేయించుకోగల సత్తా ఉంది. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు ఈ నేతలకు పెద్దగా ప్రయారిటీ లభించలేదంటారు. అలాగే రెడ్డి సామాజికవర్గం నేతలను కూడా దూరం పెట్టడంతోనే వైసీపీ అధినాయకత్వంపై గుర్రుతోనే స్థానికంగా ఉన్న లీడర్లను ఓడించారన్నది వాస్తవమని చెప్పకతప్పదు. జగన్ చేసిన పనుల వల్లనే నెల్లూరు జిల్లాలో పార్టీకి భారీ డ్యామేజీ జరిగిందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.సరే.. వైఎస్ జగన్ ఇప్పుడు తాను మారానంటున్నాడు. గతంలో మాదిరిగా తన పాలన ఉండదని హామీ ఇస్తున్నాడు. అయినా సరే నెల్లూరు జిల్లా నేతలు ఎవరూ బయటకు రావడం లేదు. నెల్లూరు జిల్లాలో ఒక్క కాకాణి గోవర్థన్ రెడ్డి వాయిస్ మాత్రమే వినిపిస్తుంది. అంతే తప్పించి అనిల్ కుమార్ యాదవ్ కనిపించడం లేదు. ఆదాల ప్రభాకర్ రెడ్డి జాడలేదు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అయితా పయితా లేరు. మేకపాటి అడ్రస్ దొరకడం కూడా కష్టంగా మారింది. నేదురుమిల్లి కుటుంబ సభ్యులు కూడా కానరావడం లేదు. ఇలా వైసీపీకి నెల్లూరు నేతలు పెద్ద షాక్ ఇచ్చినట్లే కనపడుతుంది. నెల్లూరు జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలున్నప్పటికీ దాని ప్రభావం మరికొన్ని జిల్లాలపై పడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే సింహపురిని తిరిగి సొంతం చేసుకోవాలంటే జగన్ నేరుగా రంగంలోకి దిగి నేతలకు తగిన హామీలు ఇచ్చి తీరాల్సిందే. లేకుంటే వారు ఎన్నికల నాటి వరకూ బయటకు వచ్చే అవకాశం కనిపించదు. అటూ ఇటు అయితే వారు పార్టీలు మారినా ఆశ్చర్యం పోవాల్సిన పనిలేదు. సో..నెల్లూరు జిల్లా?లో పార్టీ ప్రక్షాళనకు జగన్ ఇప్పటికైనా శ్రీకారం చుడతారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**వెలంపల్లి,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడానికి శాంతియుతంగా వెళ్లేందుకు సిద్ధమైన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి డిప్యూటీ మేయర్లు అవుతూ శైలజ రెడ్డి బెల్లం దుర్గ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావును,అసిఫ్ ను విజయవాడ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానం ఏదైతే ఉందో రైతులకు 20 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాటను తప్పినటువంటి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలపెట్టిన అటువంటి శాంతియుత కార్యక్రమాన్ని అక్రమంగా అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా కలెక్టర్ వినతి తప్పా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ సూపర్ సిక్స్ అని ప్రజలకు ఒక క్రికెట్ సిక్స్ ఇచ్చిన కుటమి ప్రభుత్వానికి ప్రజలు రానున్న రోజులు సరైన రీతిలో బుద్ధి చెప్తారు అని అన్నారు.

**కరీంనగర్,**యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజే-ఐజెయు) కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులుగా (ప్రజాక్రాంతి దినపత్రిక ఎడిటర్) గాండ్ల శ్రీనివాస్ గెలుపొందారు. ఈ నెల 11వ తేదీన ఎల్ఎండీ కాలనీలోని శ్రీ తాపాల లక్ష్మీనర్సింహాస్వామి కమ్యూనిటీ హాలులో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కె విరహత్అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణలు హాజరయ్యారు. జిల్లా కన్వీనర్ నగునూరి శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, ఎన్నికల పరిశీలకులుగా కూతురు రాజిరెడ్డి, ఎన్నికల అధికారిగా బుర్ర సంపత్ గౌడ్ వ్యవహరించారు. మొత్తం 630 ఓట్లకు గాను 565 మంది జర్నలిస్టులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీవీ-

జిల్లా అధ్యక్షులుగా గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శిగా ఆర్ చంద్రశేఖర్, ఆర్థివి కోశాధికారిగా గాజుల వెంకట్(మైత్రీ ఛానల్), ఉపాధ్యక్షులుగా ఎండీ షుకూర్, (ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్), ఏలేటి శైలేందర్రెడ్డి(సాక్షి ఫోటోగ్రాఫర్), సహాయ కార్యదర్శులుగా పోలు సంపత్, సిర్ర తిరుపతి, ఎలక్ట్రానిక్ మీడియ నుంచి దాడి సంపత కుమార్ విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా జన్నారం శ్రీనివాస్, కొట్టెపల్లి గంగరాజ్, డి రాజశేఖర్,, చేతన్ క్రాంతి, ఎండీ రఫీ, ఆర్ నర్సింగం, ఎలిగేటి శ్రీనివాస్, ఎస్ అనిల కుమార్, కె రఘు, మోసిన్ మొయినుద్దీన్, డి కుమారస్వామి, కె వేణుగోపాల్, బుర్ర పర్శరాం, సారబుడ్ల రాజిరెడ్డి, బి తిరుపతి, ఎన్ నర్సింహాస్వామి, కోండ్ర విజయశంకర్లు ఎన్నికయ్యారు. 16 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవాల్సి ఉండగా ఇద్దరికీ సమానంగా ఓట్లు లభించడంతో 17 మందిని ప్రకటించారు.

# 55వ రక్షణ పక్షోత్సవాలు వేడుకలు





**గోదావరిఖని,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** సింగరేణి సంస్థ.. ఆర్ జీవన్ ఏరియా జీడికే 11 ఇంక్లైన్ లో 55వ రక్షణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు అధికారులు.. గని ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి.. ముఖ్య అతిథులుగా .. జీఎం సేఫ్టీ చింతలశ్రీనివాస్.. జీఎం హెచ్ఆర్ డి హబీబ్ హుస్సెన్.. ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై.. మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9వ తేదీ నుండి రక్షణ పక్షోత్సవాలను నిర్వహిస్తూ వస్తుందని సంస్థలో ప్రతి కార్మికుడు రక్షణతో కూడిన నియమాలను విధి విధానాలను పాటిస్తూ... ఉత్పత్తికై పాటుపడితేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. పనిలో చేసే చిన్న పొరపాటు వల్ల పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం లేకపోలేదని . అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ .. నిర్దేశిత ఉత్పత్తికై నిరంతరం పాటుపడాలని సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం గని ఏజెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా అధికారులందరికీ ఫస్ట్ ఎయిడ్ కిట్లను బహుమతిగా ప్రధానం చేశారు ఎక్స్ట్రా.(మాటలు) .. అనంతరం గని కార్మికులకు నిర్వహించిన వివిధ పోటీలలో అత్యుత్తమంగా రాణించిన కార్మికులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా ప్రథమ చికిత్స పై కార్మికులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది....( ఎక్స్ట్రా క్లిప్పింగ్..)..ఇంకా ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్ మేనేజర్ మల్లేష్ సేఫ్టీ ఆఫీసర్ మహేష్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గుర్తింపు సంఘం నాయకులుఏఐటీయూసీ ఆర్ జి వన్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం ఫిట్ సెక్రెటరీ నాయిని శంకర్ తనకి బృందం సభ్యులతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# సింగరేణి ఆవిర్భావ వేడుకల సమావేశం

**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** గోదావరిఖనిలోని ఆర్జీ.1 జియం కార్యలయం సమావేశ హాలు నందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల గురించి శుక్రవారం నాడు గోదావరిఖనిలోని వివిధ పాటశాలల కరాస్పండెంట్స్ డ్యాన్స్ మాస్టర్స్, సేవా సభ్యులతో సాంస్కృతిక కార్యక్రమముల ఏర్పాట్ల గురించి సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య ఆతితులుగా యస్.ఓటు జియం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు గార్లు పాల్గొని సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవముగా నిర్వహించలని తెలిపారు. ఇట్టి వేడుకలు స్థానిక జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు నిర్వహించబడుతాయని ఈ వేడుకలను పురస్కరించుకొని 18.12.2024 రోజున అధికారుల సతిమణులకు వారి పిల్లలకు




ఆటల పోటీలు :- స్థానిక ఇల్లందు క్లబ్ నందు సాయంత్రం 5.00 గంటలకు నిర్వహించబడును.

19.12.2024 రోజున ఉదయం గృహ శోభ పోటీలు : పర్యావరణ సహిత పచ్చదనంతో ఆహ్లాదకరమైన గృహములు కంపెనీ క్వార్టర్స్ కు మాత్రమే పోటీలు నిర్వహించబడును. పోటీలలో పాల్గోను ఆసక్తి గల ఉద్యోగులు తమ పేరు, క్వార్టర్ నెం, సెల్ ఫోన్ నెం తదితర వివరములను ఆర్జీ-1 జియం కార్యలయంలోని సింగరేణి సేవా సమితి, కార్యలయం నందు నమోదు చేసుకొనగలరు. 19.12.2024 రోజున వెల్ బేబి షో పోటీలు :- సింగరేణి ఏరియా హాస్పటల్ నందు సాయంత్రం 4.00 గంటలకుసింగరేణి ఆర్జీ. 1 ఏరియాలో పని చేయుచున్న ఉద్యోగుల 5 సంవత్సరములలోపు బాల బాలికలు మాత్రమే ఈ పోటీలలో అర్హులు అట్టి వారు తమ హాస్పటల్ బుక్, ఎంప్లాయ్ ఐడి కార్డు తీసుకొని సింగరేణి ఏరియా హాస్పటల్ నందు పేరు, పదవి, ఎంప్లాయ్ కోడ్, డిపార్ట్మెంట్/గని సెల్ నెం వివరములను నమోదు చేసుకొనగలరు. ఈ పోటీలలో బేబి కింగ్, బేబి క్వీన్, ప్రిన్స్ పోటీలు ఏరియా లెవల్ మరియు కార్పోరేట్ లెవల్ లో ఎంపిక చేసి వారిని సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రదాన వేడుకలలో బహుమతులను అందజేయబడును. 20.12.2024 రోజున స్థానిక ఆర్.సిఒఎ క్లబ్ నందు సాంస్కృతిక కార్యక్రమముల రిహార్సల్స్ . 20.12.2024 రోజున దీపాళంకరణ పోటీలు : మహిళలకు యువతులకు సాయంత్రం 5.00 గంటలకు జియం కాలని గ్రౌండ్ నందు దీపాళంకరణ పోటీలు నిర్వహించబడును. 21.12.2024 మధ్యాహ్నం 3.00 గంటలకు ఆటల పోటీలు మహిళలకు మాత్రమే నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సేవా సభ్యులు వివిధ తిను బండారాలు ఫుడ్ స్టాల్స్ పెట్టాలని ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమములో సేవా సెక్రటరి శిరీష,సేవా జాయింట్ సెక్రటరి బీన సింగ్, సేవా సమితి కో ఆర్డినేటర్ మేడి తిరుపతి, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## ఎంపీడీవో లలిత

**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** కమాన్ పూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి అని ఎంపీడీవో జీ లలిత అన్నారు. శుక్రవారం మండలంలో ఇందిరమ్మ గృహాల సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నుండి సర్వేయర్లు ఇండ్ల సర్వే కి వచ్చినప్పుడు గ్రామ ప్రజలు వారి యొక్క భూమి యొక్క పత్రాలు మరియు ఇతర ధ్రువీకరణ పత్రాలను వారికి ఇచ్చి సహకరించాలని కోరారు. దరఖాస్తుదారుల ప్రతి ఇంటికి వచ్చి సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్ పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, రామ్మోహన్, జంజర్ల అమల, ఆమీన భాను తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల మహిళా సంఘం మున్సిపల్ ఆర్పి లను శుక్రవారం ఉదయం 6 గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన జమ్మికుంట పోలీసులు, వివరాల్లోకి వెళితే శుక్రవారం రోజున ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత, ఆదేశాల మేరకు శుక్రవారం రోజున హైదరాబాదులోని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు, మహిళా సంఘాల ఆర్ పి లు సభ్యులు 30 మందితో కలిసి ముట్టడికి బయలుదేరు సమయంలో జమ్మికుంట పోలీసులు వీరిని అడ్డుకొని శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ మహిళా సంఘాల ఆర్పీలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సందర్భంగా మహిళా సంఘాల

చాలీచాలని 6000 రూపాయల జీతంతో ఉదయం 8 గంటలకు మొదలుకొని రాత్రి 8 గంటల వరకు కష్టపడుతున్నామని మా కష్టాన్ని ఎవరు గుర్తించడం లేదని గత ఏడు నెలలుగా మాకు జీతాలు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాన్ని గ్రహించి మాకు 20,000 జీతంతో పాటు ఉద్యోగ భద్రతపై ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్ ఐడి కార్డులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, లేని క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ఆర్పీలమంతా ఏకమై నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు టీ .దేవేంద్ర, పి రజిత, కే రజిత, అభేదాభాను, కే విజయలక్ష్మి, కే లత, ఎండి అర్షియా అంజుమ్, కే శారద, పి ఉమాదేవిలతో 30 మంది మహిళా ఆర్పీలు పాల్గొన్నారు...

# ట్రినిటీ ఇంజనీరింగ్ లో ప్లేస్ మెంట్ ఫర్ రెడీనెస్ ప్రోగ్రాం




**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:**పట్టణంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో "మెంటార్ టుగెదర్ ఆర్గనైజేషన్" సహకారంతో బీటెక్ మూడవ, నాలుగవ సంవత్సరం చదువుతున్న మహిళా విద్యార్థులకు "మెంటార్ టుగెదర్ ఫర్ ప్లేస్మెంట్ రెడీనెస్" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ ప్రోగ్రాం అసోసియేట్ మెంటార్ టు గెదర్ ఆర్గనైజేషన్ ప్రతినిధి స్వాతి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులందరికి ప్రముఖ బహుళ జాతీయ కంపెనీలో పనిచేస్తున్న 60 కంపెనీల ప్రతినిధులు, ఎంప్లాయిస్ ముగ్గురు విద్యార్థులకి ఒక మెంటార్ గా వ్యవహరిస్తూ వారికి నాలుగు నెలల పాటు ఆన్లైన్ ద్వారా 16 సెషన్స్ నిర్వహించి ఈ సెషన్స్ లో టెక్నికల్ స్కిల్స్, రెస్యూమ్ రైటింగ్, సాఫ్ట్వేర్ నాలెడ్జ్, అప్డేటెడ్ నాలెడ్జ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రోగ్రామింగ్ నాలెడ్జ్, ప్రాబ్లం సాల్వింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించినట్లు తెలిపారు. అలాగే ట్రైనింగ్ అందించి అనంతరం వారికి కోర్స్ కంప్లేషన్ సర్టిఫికెట్ మంజూరు చేసి తద్వారా వారు రానున్న కాలంలో ఉద్యోగ అవకాశాలు పొందడం కొరకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అంతేకాకుండా టాస్క్, వారి అనుసంధానం అయిన కంపెనీలు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించిన ఈ కోర్స్ కంప్లీట్ చేసిన విద్యార్థులకి మొదటి ప్రాధాన్యత అందజేసి వారికి ఉద్యోగ అవకాశాలు పొందడం కొరకు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ , ఏట సురేష్, టాస్క్ కళాశాల కోఆర్డినేటర్ మధు శేఖర్, రిసోర్స్ పర్సన్ ఏ స్వాతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీలు వేతనాల కోసం పోరాడితే అరెస్టులా?



**మెప్మా ఆర్పీలను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికం**

**ఆర్పీలు లేకుంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరవు**

**తక్షణమే ఆర్పీల వేతనాలు వారి ఖాతలో జమచేసి**

**అరెస్టు చేసిన మహిళలను విడుదల చేయాలి**

**మద్దెల దినేష్ డిమాండ్**



**రామగుండం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:**మెప్మా ఆర్పీలకు గత ఆరు నెలల నుండి వేతనాలు రాక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా మెప్మా కార్యాలయం ముట్టడికి బయలుదేరిన పెద్దపల్లి జిల్లా ఆర్పీలను కరీంనగర్ దగ్గర పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం.ఏ. గౌస్ అర్పీ మహిళల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని, పోలీసులు మహిళలని చూడకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని వారు అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల పథకాలు ప్రవేశపెడితే అట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలు ఆర్పీలు కష్టపడుతూ అనేక కష్టనష్టాలు, ఆర్థిక ఇబ్బందులు పడుతూ ప్రతి పథకం ప్రజలకు చెందేలా, ప్రజలకు తెలిసేలా అహర్నిశలు కృషి చేసేది ఆర్పీలు మాత్రమేనని వారన్నారు. ఆర్పిలకు గత ఆరు నెలల నుండి వేతనాలు రాక అన్ని రకాలుగా కుటుంబ పోషణ భారంగా మారుతున్న తరుణంలో మా వేతనాలు మాకు ఇవ్వండి అని రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని మెప్మా కార్యాలయం ముట్టడిలో భాగంగా పెద్దపల్లి జిల్లా నుండి మెప్మా విభాగం ఆర్పిలు పెద్ద ఎత్తున హైద్రాబాద్ కు వెళుతున్న సందర్భంగా కరీంనగర్ దగ్గర టోల్గేట్ ప్రాంతంలో అక్రమంగా పోలీసులు అడ్డుకొని నానా రకాలుగా ఇబ్బందులు పెడుతూ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రైవేట్ కమ్యూనిటీ హాల్లో ఉంచి కనీసం మంచినీటి సౌకర్యం, భోజనాలు కూడా ఏర్పాటు చేయకుండా అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గపు చర్య అని వారు ఆరోపించారు. అహర్నిశలు ఆర్పీలు కష్టపడుతూ పనిచేస్తున్నవారు కొంతమందికి అనారోగ్యాలు మరియు షుగర్లు, బీపీలు ఉన్నప్పటికీ కనీసం వారి వయసు రీత్య కూడా చూడకుండా అక్రమ అరెస్టులు చేసి ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని తక్షణమే ఆర్పీల ఖాతాలలో తమ పెండింగ్ వేతనాలు వేయాలని అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్పీలు చేస్తున్న కష్టాన్ని చూసి ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు పెంచాల్సింది పోయి చేస్తున్న పనికి వేతనాలు ఇవ్వాలని ప్రశ్నించి పోరాడుతుంటే అక్రమంగా అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని వారు హెచ్చరించారు ఆర్పీలు లేకుంటే ప్రభుత్వ పథకాలే లేవని ప్రజల్లోకి చేరయని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అర్పిలకు నిరంతరం డిహెచ్పిఎస్, ఎఐటియూసి అండగా ఉంటుందని వారన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అలరించిన సైన్స్ ఫెయిర్**

**రామగుండం, ఎన్టిపిసి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:**ప్రభుత్వ పాఠశాలలో చదివి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం ఎన్టిపిసి లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారం భోజనంగా అందించాలని, ఎటువంటి పొరపాట్లు జరగడానికి వెల్లలేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన వినోదం ఉండాలని, సైన్స్



ఫెయిర్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాల చదవాల్సిన వంటి కార్యక్రమాలను ప్లాన్ చేయడం చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు. అనంతరం రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ , విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

13: బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్టు చిత్రీకరించి తప్పుడు పత్రాలతో ఇంటి స్థలాన్ని కాజేయాలని ప్రయత్నించిన ముఠాలోని ఇద్దరు వ్యక్తులను షాద్నగర్ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు, ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. షాద్నగర్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదురాలు బీహార్ రాష్ట్రానికి చెందిన కిరణ్ తివారి, తన భర్త అయిన దీవక్ తివారి కొడుకులతో కలిసి షాద్నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ నివాసం ఉంటూ ఫ్యాక్టరీలో పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని, 2013 వ సంవత్సరంలో కమ్మదనం గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 115, 117, 118 లో బిల్డింగ్ బ్లాక్ ప్రాజెక్టు ఇండియా లిమిటెడ్ వెంచర్ నందు 133 గజాలు గల ప్లాట్ నెంబర్ 1297 కొనుక్కున్నట్లు తెలిపారు. అట్టి ప్లాట్ ను హైదరాబాద్ కు చెందిన గోపాల్ గోపేశ్వర్ అని ఇద్దరు వ్యక్తులు ఖరీదు దారు కిరణ్ తివారి చనిపోయినట్లు తప్పుడు డెత్ సర్టిఫికెట్ సృష్టించి, కిరణ్ తివారి భర్త దీపక్ తివారి ఆస్తులకు వారసుడని, తప్పుడు లీగల్ హెయిర్ సర్టిఫికెట్ సృష్టించి, ఆన్లైన్లో లింక్ డాక్యుమెంట్ మిస్ అయినట్లు మీ సేవలో అప్లై చేసుకున్న రిసిప్ట్ తీసుకొని, ఆ రిసిప్ట్ సహాయంతో అశోక్ (టిల్లు) అని వ్యక్తిని కిరణ్ తివారి భర్త ఆయన దీపక్ తివారికి మారు మనిషిగా పెట్టి ఈ కేసులో మొదటి నిందితుడైన గోపాల్ అనే వ్యక్తి పేరు మీద 2021 సంవత్సరంలో రిజిస్టర్ సేల్ చేయడం జరిగిందని, అట్టి సెల్ లీడ్ చేసిన డాక్యుమెంట్ రైటర్ విజయ్, సాక్షులు చార్మినార్ యాకుత్పురాకు చెందిన అబ్దుల్ జలీల్, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బోనగిరి పల్లి గ్రామానికి చెందిన లింగాల విజయ్, అప్పటి ఎస్ ఆర్ ఓ సతీష్ పాత్ర పై ఫిర్యాదురాలు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు. వీరి పాత్రలపై విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే నిందితుడైన గోపాల్ తన ముఠాకి చెందిన గోపేశ్వర్ అనే వ్యక్తి పేరు పైకి పై ప్లాటును 2022 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేసినాడని, ఇలా తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఫిర్యాదురాలు కిరణ్ తివారి యొక్క ఆస్తిని కాల్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసి ఫిర్యాదురాలు షాద్నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 541/2023 గా, 419,420, 467, 468, 471 ఐపిసి సెక్షన్ల కింద సెప్టెంబర్ 2023 వ సంవత్సరంలో కేసు నమోదు చేసినట్టుగా, తదుపరి కేసు దర్యాప్తు చేపట్టిన సర్కిల్ఇన్స్పెక్టర్, విజయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ సుశీలలు డిసెంబర్ 5న గోపాల్ ను అరెస్టు చేసి కస్టడీకి తీసుకొని, నేడు గోపేశ్వర్ ను అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు.

క్రిమినల్ కేసులు, భార్యభర్తల కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు, ఫైనాన్స్, చిట్ఫండ్ కేసులు,ఇతర కెసులలో ప్రజలు,కక్షి దారులు తమ పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులలో రాజీ కుదుర్చుకుని కేసులను సత్వరంగా రాజీ కుదుర్చుకోవాలని కోరారు జాతీయ లోక్ అదాలత్లో తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకోవాలని పత్రిక ప్రకటనలో తెలిపారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం అందరూ యోగ చేయండి



**వెల్దుర్తి /మాసాయిపేట, యదార్థవాది, డిసెంబర్ 13:** అందరికీ యోగా విద్య అందించాలని బాబా రాందేవ్ గురూజీ లక్ష్యంగా ఆయన ఆలోచనలకు అనుగుణంగా జిల్లాలోని పతాంజలి యోగ సమితి ని ఏర్పాటు చేశామని శుక్రవారం నాడు వెల్దుర్తి మండల కేంద్రానికి మహిళా అధ్యక్షురాలు ముక్తాబాయ్ ఆధ్వర్యయానా యోగ కార్యక్రమం లో యోగా గురుజి మెదక్ జిల్లా శివంపేట మండలం పిలుట్ల గ్రామానికి చెందిన బాసంపల్లి సురేందర్ గౌడ్ వచ్చినటువంటి సందర్భంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని ఆర్డినెస్ ఫ్యాక్టరీలో చార్జి మెన్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సురేందర్ గౌడ్ పతాంజలి యోగ ఫిర్ భారతస్థాభిమన్ యోగా శిక్షక్ బాబా రాందేవ్ గురూజీ స్థాపించిన సంస్థలు శిక్షణ పొంది హరిద్వార్లో శిక్షణ పూర్తి చేసుకొని సంగారెడ్డి జిల్లాకు చెందిన నారాయణ గురుజి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉచితంగా యోగా శిక్షణలో ఇస్తున్నామని తన తల్లిదండ్రులు చిన్నతనంలోనే అనారోగ్యంతో చనిపోయారని అలాంటి పరిస్థితి ఎవరికి రాకూడ దాని సంకల్పంతో యోగా శిక్షణ పొందాలని ఐదు సంవత్సరాల పాటు శిక్షణ పొందిన ఆయన ప్రస్తుతం యోగా గురుజిగా జిల్లా వ్యాప్తంగా ఉచిత యోగ శిక్షణ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని అందరు యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని యోగ అందరికీ అలవాటుగా మారితే ఆరోగ్యవంతమైన సమాజం అవుతుందని అందరికీ అభిప్రాయం చేస్తూ చక్కని ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని ఆయన తెలిపారు యోగా చేయడంలో ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగ సాధన ఫలిస్తుందని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు రసాయనిక క్రిమిఖారా సంహార నీకి సంబంధించినటువంటి భోజనం చేయడం వల్లనే చిన్నతరం పెద్దతరం లేకుండా గుండెపోటు రక్తపోటు క్యాన్సర్ పక్షవాతం ఇలాంటి అనారోగ్య రోగాల పాలు కాకుండా మన మన శరీర దురత్వాన్ని కాపాడుకునే వారిని అవుతామని ఆయన తెలియజేశారు 150 మంది విద్యార్థులకు వెల్దుర్తిలో యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు శిక్షణలు ప్రస్తుతం ఇస్తున్నామని ఆయన తెలియజేశారు.

# సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు





**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో సచివాలయం చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు బ్రదర్ అనిల్, క్రిస్టియన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధీపక్ జాన్, క్రిస్టియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంద్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆశీర్వచనం ఇస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేసిన బ్రదర్ అనిల్.. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ లోక కల్యాణం కోసం అందరూ కూడా సుఖంగా ఉండలని ఏసు ప్రభువు కీర్తనలు ప్రవచనలు ఆలోచనలతో ముందుకు తీసుక పోవాలని, త్యాగానికి మారుపేరుగా సమాజంలో క్షమాగుణం ఉండాలనీదే ఏసు ప్రభువు అకంక్ష అని అన్నారు. సంవత్సరానికి డిసెంబర్ 25న ఒకేసారి ప్రపంచ వ్యాప్తంగా జరిగే పండగ క్రిస్మస్ జరుపుకుంటారని ఇది వారి పవిత్రతకు అద్దం పడుతుందని తెలిపారు. అందరూ బాగుండాలని ఆకాంక్ష సమాజంలో సమస్యలు పరిష్కారం చేయిస్కోవడమే కాదు సెక్రటేరియట్ ఉద్యోగులుగా పెద ప్రజల సమస్యలు పరిష్కారం కావాలి ప్రభుత్వ ముందుకు పోతుందని, ప్రార్ధన మందిరాల దేవాలయాలు వాళ్ళ భావాలకు స్వేచ్ఛగా అందరినీ సమానంగా చూసుకునే సెక్యులర్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, అందరూ బాగుండాలని కోరుకునే ఏసు ప్రభువు కీర్తనలు జరగాలని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, రాష్ట్రంలో అని మతాల ప్రజలు రైతులు పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో సస్యష్టమలంగా ఉండాలని ఆయన అన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు

## -జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వరరావు



**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** గ్రూప్-2 రాత పరీక్షకు జిల్లా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వరరావు అన్నారు. ఈ నేల 15, 16 న జరిగే గ్రూప్-2 రాత పరీక్షకు సూర్యాపేట పట్టణంలో 30, కోదాడ పట్టణంలో 19, పరీక్ష కేంద్రాలు ఉన్నాయని ఈ కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుంపులుగా చెరవద్దని ఆయన అన్నారు. గ్రూప్-2 రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ లో పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని, అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లడానికి అనుమతి లేదని, పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసులకు సహకరించగలరని, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సమయానికి రావాలని, ఇబ్బంది పడకుండా ముందురోజే పరీక్షా కేంద్రాల పూర్తి అడ్రస్ ను పరిశీలించుకోవాలి.. సమయపాలన పాటించి ఎలాంటి వత్తిడి లేకుండా పరీక్ష వ్రాయాలని ఆయన తెలిపారు.

# నర్సాపూర్లో మంత్రి కొండ సురేఖ పర్యటన



**వెల్దుర్తి /మాసాయిపేట, యదార్థవాది, డిసెంబర్ 13:** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజక వర్గంలో పర్యటించ నున్న అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు కొండ సురేఖ విచ్చేస్తున్నారని పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ శనివారం ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్ లోని అర్బన్ పార్క్ ను సందర్శిస్తారని, అనంతరం 12:00 గంటలకు హత్నూర మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని ఆవుల రాజిరెడ్డి తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉదయం 9 గంటలకు అర్బన్ పార్క్ వద్దకు చేరుకోవాలని ఆయన పత్రిక ప్రకటనలో తెలిపారు.

# హీరో అల్లు అర్జున్ అరెస్ట్.!



మొదటిపేజీ తరువాయి...

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** ఆర్టీసీ క్రాస్ రోడ్ సంధ్య థియేటర్ కేసులో హీరో అల్లు అర్జున్ చేసిన చిక్కడపల్లి పోలీసులు ఈ నెల నాలుగో తేదీన ఆర్టీసీ క్రాస్రోడ్లో పుష్ప టు సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కి సలాటలో ఒక మహిళ మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ పై కేసు నమోదైన సంఘటన విధితమే. ఇప్పటికే ఈ కేసు విషయంలో సంధ్యా థియేటర్ యజమాని మేనేజర్ సెక్యూరిటీ మేనేజర్లను కూడా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.. శుక్రవారం చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్ అరెస్ట్ చేశారు.

**అల్లు అర్జున్ ఖైదీ నంబర్ 7697**

చంచల్గూడ జైలు నుండి విడుదల కానందున అల్లు అర్జున్ను అండర్ ట్రైల్ ఖైదీగా.. ఖైదీ నంబర్ 7697 ఇచ్చి మంజీరా బ్యారక్ క్లాస్-1 రూంలో ఉంచిన పోలీసులు ఉదయం 7 గంటలకు జైలు నుండి విడుదలయ్యే అవకాశం..

# నీతి సూర్యుడు ప్రార్థన మందిరం లో సెమీ క్రిస్మస్




**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** ఆత్మకూర్ ( యస్ ) మండల కేంద్రం ఏపూర్ గ్రామం లో నీతి సూర్యుడు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు రెవ డా పంది మార్కు దీవెనమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు రెవ. డా. పి. జాన్ మార్కు, బిషప్ దుర్గం ప్రభాకర్, రజ్జి దేవిడు లు పాల్గొని క్రీస్తు బోధనలు ప్రవచనాలు తెలిపారు. అనంతరం వారికీ సన్మానం చేసి వారి చేతుల మీదుగా 50 మంది పేద వితంతు వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపినీ చేసి 200 మంది క్రైస్తవ భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ యడవెల్లి అబ్రాహాము, రెవ. చెట్టుపల్లి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# త్వరలో గ్రామాల్లోనూ 'అన్న క్యాంటీన్లు'!




**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో గ్రామాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయనుంది.. ఆంధ్రలో నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే సదుద్దేశంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిసిన విషయమే.. కూటమి అధికారంలోకి రాగానే 199 అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. రాష్ట్రంలో ఇప్పటివరకు నగరాలు, పట్టణాలకే పరిమితమైన అన్న క్యాంటీన్లను గ్రామాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే ఏడాది మార్చి నాటికి 63 చోట్ల వీటిని ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది. జనసాంద్రత ఎక్కువగా, 40 అడుగుల రోడ్డు సదుపాయం ఉండే ప్రాంతాలను అన్వేషించాలని కూటమి ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది.

# మాజీ మంత్రి, కేటీఆర్ ను విచారించేందుకు..గవర్నర్ అమోదం.!

మొదటిపేజీ తరువాయి...



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 13:** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతిం చింది. అలాగే ప్రజా ప్రతినిధిగా ఉన్న కేటీఆర్పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్ను విచారించేందుకు గ్రీన్సిగ్నల్ ఇచ్చారు

మైండ్ గేమ్‌లు ఆడడం ప్రారంభించాడు. అతను తన జట్టులో ఫాంలోలేని స్టీవ్ స్మిత్ పేరును తీసుకొని భారత జట్టును భయపెట్టడానికి ప్రయత్నించాడు. నిరంతరాయంగా ఫ్లాప్ అవుతున్న స్మిత్ గురించి, కమిన్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడని, త్వరలో భారీ ఇన్నింగ్స్ చూడవచ్చంటూ చెప్పుకొచ్చాడు. ఇంతలో స్మిత్ గురించి రహస్యం కూడా వెలుగులోకి వచ్చింది. స్టీవ్ స్మిత్ గత కొంతకాలంగా ఫామ్‌లో లేడు. పరుగుల కోసం వెతుకుతున్నాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను 3 ఇన్నింగ్స్‌లలో 6 సగటుతో 19 పరుగులు మాత్రమే చేయగలిగాడు. గత 10 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో 17.91 సగటుతో 179 పరుగులు చేశాడు. అడిలైడ్ టెస్టులో, అతను 2 పరుగులు చేసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రాకు బలి అయ్యాడు. అయినప్పటికీ, నెట్ ప్రాక్టీస్ సమయంలో స్మిత్ చాలా షార్ప్‌గా కనిపిస్తున్నాడని కమిన్స్ చెప్పాడు. అతనికి చాలా సమయం ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే, చాలాసార్లు ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్రత్యర్థి జట్లపై ఇలాంటి మెంటల్ ట్రిక్స్ ప్రయోగిస్తూనే ఉంటారు. అయితే, ఇది నిజం కూడా కావచ్చు. ఎందుకంటే ఈలోగా స్మిత్ తన బ్యాటింగ్ విషయంలో దిగ్గజ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ మైఖేల్ హస్సీ నుంచి సలహా కోరినట్లు కూడా వెల్లడైంది. స్టీవ్ స్మిత్ తన ఫామ్ గురించి ఆందోళన చెందుతున్నాడు. దీనికి సంబంధించి, అతను అడిలైడ్ టెస్టుకు ముందు మైఖేల్ హస్సీని కలిశాడు. ఈ కాలంలో తక్కువ ప్రాక్టీస్ చేయాలని స్మిత్‌కు హస్సీ సూచించాడు. మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్



నెట్స్‌లో చాలా ప్రాక్టీస్ చేస్తారని హస్సీ చెప్పాడు. అయితే, వయసు పెరిగే కొద్దీ ఆటగాళ్లు తక్కువ ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది. 35 ఏళ్ల స్మిత్ ప్రస్తుతం శిక్షణ కంటే మానసికంగా, శారీరకంగా తాజాగా ఉండాల్సిన అవసరం ఉందని మైఖేల్ హస్సీ అభిప్రాయపడ్డాడు. హస్సీ ప్రకారం, అతను స్మిత్‌కు అదే సలహా ఇచ్చాడు. రెండో టెస్టులో అతని సలహాను అనుసరించి, స్మిత్ కొన్ని సెషన్లను వదిలేశాడు. కానీ ప్రయోజనం కనిపించలేదు. అయితే కమిన్స్ మాటలు నిజంగా నిజమైతే మాత్రం టీమిండియాకు ఆందోళన కలిగించే విషయమే. స్మిత్ ఫామ్‌లో ఉంటే ఔట్ కాకుండా భారీ స్కోర్లు చేసే బ్యాట్స్‌మెన్ అని తెలిసిందే.

# బంతిని చూసి బాదడమే ఇప్పటి జనరేషన్



టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ప్రత్యర్థి బౌలర్ ఎవరా? అనేది తమ జనరేషన్ బ్యాటర్లకు అనవసరమని, బంతిని చూసి బాదడమే తమకు తెలుసని టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. తొలి రెండు టెస్ట్‌ల్లో ఇరు జట్లు చెరో విజయం సాధించడంతో సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. దాంతో గబ్బా టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ ప్రిపరేషన్స్‌ను టీమిండియా పూర్తి చేసుకుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ పాల్గొన్నాడు. తమ ప్రిపరేషన్స్‌కు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని తాము తాజాగా ప్రారంభిస్తామని, మూడు టెస్ట్‌ల సిరీస్‌గా భావించి ఆడుతామని చెప్పాడు. 'ఒక్కసారి కూడా గెలవకపోతే బాధపడాలి. కానీ గత పర్యటనలో మేం ఇక్కడ విజయం సాధించాం. భారత గడ్డపై అదే జోరు కొనసాగించాం. ప్రత్యర్థి బౌలర్ ఎవరా? అనేది ఈ జనరేషన్‌కు అనవసరం. బంతిని చూసి ఆడటమే తెలుసు. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ అంతా బాగుంది. జట్టంతా కలిసి డిన్నర్ చేశాం. ఎంతో సరదాగా గడిపాం. అడిలైడ్‌లో మేం ఆశించిన ఫలితం దక్కలేదు. అయితే ఈ పరాజయంతో ఆందోళన పడటం లేదు. ఇక నుంచి మూడు టెస్ట్‌ల సిరీస్‌గా భావించి ఆడుతాం. గబ్బా టెస్ట్‌లో గెలిస్తే.. మెల్‌బోర్న్, సిడ్నీలోనూ పైచేయి సాధిస్తాం. గత సిరీస్‌లోనూ అడిలైడ్‌లో మాకు ఓ పరాజయం ఎదురైంది. కానీ ఆ తర్వాత మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్నాం. ఇప్పుడూ కూడా అదే సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతాం. గబ్బాలో మాకు మెరుగైన రికార్డ్ ఉంది. ఇక్కడికి రాగానే మైదానం మొత్తం తిరిగాం. ఇక్కడ మంచి జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ పిచ్ కూడా బాగుంటుంది.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. వరల్డ్ చెస్ ఛాంపియన్ టైటిల్ గెలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు టీమిండియా తరఫున శుభ్‌మన్ గిల్ అభినందనలు తెలిపాడు. అతి చిన్న వయసులోనే వరల్డ్ చెస్ ఛాంపియన్ గెలవడం దేశానికే గర్వకారణమని కొనియాడాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 295 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది.

# సుందర్ గబ్బా టెస్ట్ ఆడేనా?

బ్రిస్బేన్ టెస్టు కోసం ఆస్ట్రేలియా తన ప్లేయింగ్ ఎలెవన్‌ని ఖరారు చేసింది. అయితే, టీమ్ ఇండియా ఏలాంటి ప్లేయింగ్ 11తో మైదానంలోకి రానుందో ఆసక్తిగా మారింది. ఈ క్రమంలో ఓ ఫొటోతో ఈ అంచనాలకు తెర దింపినట్లైంది. తాజాగా బయటకు వచ్చిన ఓ ఫొటోతో ప్లేయింగ్ 11పై ఓ క్లారిటీ వచ్చేసింది. వాషింగ్టన్ సుందర్ షేర్ చేసిన ఫొటో కారణంగా గబ్బా టెస్టు కోసం టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్ గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, భారత స్పిన్ ఆల్ రౌండర్ సుందర్ ఎలాంటి ఫొటోను ప్రపంచానికి అందించాడు? అతను తన %శ% హ్యాండిల్‌తో పాటు మరో 3 ఫొటోలను పోస్ట్ చేశాడు. అందులో 14 డిసెంబర్ 2024, బ్రిస్బేన్. సుందర్ ఈ పోస్ట్‌కి క్యాప్షన్‌ని ఒకే పదంలో రాశాడు. వాషింగ్టన్ సుందర్ షేర్ చేసిన ఫొటో గబ్బా టెస్ట్ కోసం టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో అతనిని చేర్చడానికి సూచనగా మారింది. భారత జట్టులో అశ్విన్ స్థానంలో సుందర్‌కు అవకాశం కల్పించవచ్చు. ఇక్కడ ఆడిన చివరి టెస్టులో భారత్ విజయంలో అతని పాత్ర నిర్ణయాత్మకమైనందున భారత జట్టు మేనేజ్‌మెంట్ దీన్ని చేయాలని ఆలోచిస్తుండవచ్చు. 2 ఇన్నింగ్స్‌లలో 84 పరుగులు చేయడం ద్వారా, పంత్, గిల్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. జట్టులోని మిగతా ఆటగాళ్ల విషయానికొస్తే, గబ్బా పిచ్ స్వభావాన్ని బట్టి చూస్తే, అందులో ఎలాంటి మార్పులకు అవకాశం లేదు. అంటే, బ్యాటింగ్, ఫాస్ట్ బౌలింగ్‌లో ఏదైనా మార్పు వచ్చే అవకాశాలు తక్కువ. అడిలైడ్‌లో ఆడిన ఆటగాళ్లే అక్కడ కూడా ఆడుతున్నారు. టీమ్ ఇండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా.



ప్రతిష్ఠాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై ఫైనల్ చేరింది. బరోడాతో శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్లో ముంబై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టీమిండియా వెటరన్ బ్యాటర్ అంజింక్యా రహానే(56 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 98) విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బరోడా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 పరుగులు చేసింది. శశ్వాత్ రావత్(29 బంతుల్లో 4 ఫోర్లతో 33), కృనాల్ పాండ్యా(24 బంతుల్లో 4 ఫోర్లతో 30), శివాలిక్ శర్మ(24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్థీ, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, తనూష్ కోటియన్, అథర్వ అంకోలేకర్ తలో వికెట్ తీయగా.. సుయాన్ష్ షెడ్గే రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ముంబై 17.2 ఓవర్లలో 4 వికెట్లకు 164 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ పృథ్వీ షా(8) విఫలమవ్వగా.. అజింక్యా రహానే, శ్రేయస్ అయ్యర్(30 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 46) రాణించారు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ ముంగిట అయ్యర్ ఔటవ్వగా.. అజింక్యా రహానే శతకాన్ని చేజార్చుకున్నాడు. సుర్యాన్ష్ షెడ్గే విన్నింగ్ సిక్స్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. బరోడా బౌలర్లలో హార్దిక్ పాండ్యా, అతిత్ షేత్, అభిమన్యుసింగ్ రాజ్‌పుత్, శశ్వాత్ రావత్ తలో వికెట్ తీసారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన రహానేకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ టోర్నీ రహానే అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. వరుసగా 52, 68, 22, 95, 84, 98 పరుగులు చేశాడు. ఈ టోర్నీ ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన రహానే.. 172 స్ట్రైక్‌రేట్‌తో 366 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట రహానే సూపర్ ఫామ్ కనబర్చడంతో అతన్ని కొనుగోలు చేసిన కేకేఆర్ సంతోషంలో మునిగి తేలుతోంది. రూ. 1.50 కోట్ల కనీస ధరకే రహానేను కేకేఆర్ దక్కించుకుంది. వచ్చే సీజన్‌లో అతనికే సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. రహానే బ్యాటింగ్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తూ వరుస ట్వీట్లు చేసింది. 'కొన్నిసార్లు 90 పరుగులు కూడా సెంచరీల్లాంటి అనుభూతినిస్తాయి. తినడం, పడుకోవడం.. భారీ స్కోర్లు చేయడం రహానే రొటీన్'అని కొనియాడింది.

# ఆఖరి వన్డేలో వెస్టిండీస్ ఘన విజయం

## నాలుగు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం

సెయింట్ కిట్స్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి వన్డేలో వెస్టిండీస్ నాలుగు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు వన్డేల





సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 2014 తర్వాత బంగ్లాదేశ్‌పై వన్డే సిరీస్ గెలిచిన విండీస్.. మూడో వన్డేలో రికార్డు ఛేజింగ్ చేసింది. సెయింట్స్ కిట్స్ వేదికలో ఇదే అత్యుత్తమ ఛేదన. అంతేగాక వన్డే ఫార్మాట్‌లో వెస్టిండీస్ ఇదే అత్యుత్తమ మూడో ఛేదన. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు విండీస్ వరుసగా 11 వన్డేలు ఓడిపోవడం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో అయిదు వికెట్లకు 321 పరుగులు చేసింది. మహ్మదుల్లా (84 నాటౌట్‌బీ 63 బంతుల్లో, 7 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ (77బీ 73 బంతుల్లో, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), సౌమ్య సర్కార్ (73బీ 73 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), జేకర్ అలీ (62 నాటౌట్‌బీ 57 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలతో సత్తాచాటారు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ రెండు వికెట్లు, మొటియ్, రూథర్‌ఫర్డ్ తలో వికెట్ తీశారు. అయితే బంగ్లాదేశ్ 9 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. కానీ సౌమ్య సర్కార్- మెహదీ హసన్ మూడో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. ఇక ఆఖర్లో ఆరో వికెట్‌కు మహ్మదుల్లా-జేకర్ అలీ అభేద్యంగా 150 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదుచేశారు. అనంతరం ఛేదనకు దిగిన వెస్టిండీస్ 45.5 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. అరంగేట్ర ప్లేయర్లు అమీర్ జాంగూ (104 నాటౌట్‌బీ 83 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు), కీసీ కార్టీ (95బీ 88 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) విధ్వంసం సృష్టించారు. మొటియ్ (44 నాటౌట్‌బీ 31 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే వెస్టిండీస్ ఛేదన అంత సాఫీగా సాగలేదు. 31 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. కానీ కీసీ కార్టీ అద్భుత ప్రదర్శనతో ఇన్నింగ్స్ నిర్మించాడు. అతను ఔటైన అనంతరం అమీర్ బాదే బాధ్యతను అందుకుని జట్టుకు విజయాన్ని అందించాడు. బంగ్లా బౌలర్లలో రిషద్ హొస్సేన్ రెండు, తస్కిన్ అహ్మద్, నాసుమ్, హసన్ తలో వికెట్ తీశారు.

## ఎట్టకేలకు క్లీంకార ఫొటో షేర్ చేసిన ఉపాసన..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్- ఉపాసనల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కొన్నాళ్లు ప్రేమించుకున్న వీరు పెద్దలను ఒప్పించి పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే ఈ జంటకు గతేడాది జూన్ 20న ఒక పాప పుట్టింది. ఆమెకు క్లీంకార అనే పేరు కూడా పెట్టారు. కానీ, ఇప్పటి వరకు ఈ లిటిల్ ప్రిన్సెస్ ఫేస్‌ని మాత్రం వీళ్లు రివీల్ చేయలేదు. దీంతో మెగా ఫ్యాన్స్ క్లీంకారాను ఎప్పుడెప్పుడు చూపిస్తారా అని ఎంతో ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఉపాసన మెగా ప్రిన్సెస్ క్లీంకార కొణిదెల ఫొటోను షేర్ చేసింది. రామ్ చరణ్ - ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార గుడికి వెళ్లింది. తన తాతయ్యతో కలిసి అపోలో ఆసుపత్రిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుంది. ఈ విషయాన్ని ఉపాసన సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. 'ముత్తాత (ఉపాసన తాతయ్య ప్రతాప్ రెడ్డి), తాతయ్య (ఉపాసన తండ్రి అనిల్ కామినేని)తో కలిసి క్లీంకార అపోలో ఆస్పత్రిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన పవిత్రోత్సవాల్లో పాల్గోంది. క్లీంకారను తన తాతయ్య ఎత్తుకోవడం చూస్తుంటే నాకు నా చిన్నప్పటి రోజులు గుర్తుకు వస్తున్నాయి. అలాగే ఈ దేవాలయానికి నా మనసులో చాలా ప్రత్యేకమైన స్థానం ఉంది' అని చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంది ఉపాసన. ఇక పోస్టు చివరిలో 'ఓం నమో వేంకటేశాయ' అని కూడా రాసుకొచ్చింది మెగా కోడలు. దీంతో ఈ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు అబ్బా క్లీంకార ఎంత క్యూట్‌గా ఉందో అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా ఈ ఫొటోలో తన గారాల పట్టి ఫేస్‌ని ఉపాసన కొంచెం బ్లర్ చేసి షేర్ చేసింది.

# సినిమా

## 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా సుకుమార్



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తేజ్, ప్రముఖ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన మూవీ పాటలు, టీజర్.. గేమ్ ఛేంజర్‌పై భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇక ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ అమెరికాలో నిర్వహిస్తున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఈ నెల 21న డల్లాస్‌లోని కర్టిస్ కల్‌వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్, గార్‌లాండ్ టీఎక్స్ 75040 వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగనుంది. అయితే, తాజాగా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వస్తున్న ముఖ్య అతిథిని మేకర్స్ వెల్లడించారు. ఆయన మరెవరో కాదు. ఇటీవల 'పుష్ప-2'తో దేశవ్యాప్తంగా తన పేరు మార్మోగేలా చేసిన క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్. ఈ మేరకు చిత్ర బృందం ప్రత్యేక పోస్టర్ ద్వారా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఈ మెగా ఈవెంట్‌కి బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ సుకుమార్ ముఖ్య అతిథిగా వస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్, సుకుమార్ కాంబోలో 'ఆర్‌సీ17' రూపొందనుంది. ఈ నేపథ్యంలో ఛరిష్మా డ్రీమ్స్ అధినేత రాజేశ్ కల్లేపల్లి ఆధ్వర్యంలో.. డల్లాస్‌లో జరగబోతున్న 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతుండటం విశేషం. ఇక 'గేమ్ ఛేంజర్'లో రామ్ చరణ్ రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు. చెర్రీ సరసన బాలీవుడ్ ముద్దుగుమ్మ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్ఎస్ థమన్ బాణీలు అందిస్తున్న ఈ మూవీని.. శ్రీవెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ ఈ మూవీకి కథను అందించారు. ఎస్. జె సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర, అంజలి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## సుందరవల్లి రాజసం



ఆ మధ్య తెలుగు సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చిన కన్నడ భామ నభా నటేష్ ప్రస్తుతం బిజీగా మారింది. ఇటీవలే 'డార్లింగ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది.

ఆమె నిఖిల్ సరసన కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. భరత్ కృష్ణమాచారి దర్శకుడు. భువన్, శ్రీకర్ నిర్మాతలు. పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో హీరో నిఖిల్ వారియర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇదిలా వుండగా గురువారం కథానాయిక నభా నటేష్ జన్మదినం. ఈ సందర్భంగా సుందరవల్లి అనే పాత్రలో నభా నటేష్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. కథాగమనంలో సుందరవల్లి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని, రాజసం కలబోసిన మహారాణిగా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. ప్రస్తుతం 'స్వయంభూ' చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, రచన-దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి.

## పవన్ ఓజీలో జపనీస్, థాయ్ యాకర్టు




టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ఓజీ. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా.. థాయ్‌లాండ్, బ్యాంకాక్‌లో షూటింగ్ లొకేషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ ఆసక్తిక వార్తను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ వారితో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇంతకీ ఈ క్రేజీ యాక్టర్లు ఓజీలో ఎలాంటి పాత్రల్లో కనిపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడీ వార్తతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోతుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుంది. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. మేకర్స్ చాలా కాలం క్రితం లాంచ్ చేసిన ఓజీ .. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.

## గూస్‌బంప్స్ తెప్పిస్తున్న డాకు మహారాజ్



బాబీ దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా వస్తోన్న ఈ చిత్రంలో బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా 2025 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. డేగ డేగ డేగ.. అంటూ సాగుతున్న ప్రోమో గూస్ బంప్స్ తెప్పిస్తోంది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను నకాశ్ అజీజ్ పాడాడు. బాలకృష్ణ గండ్రగొడ్డుళు పట్టుకొని సమరంలో ఉన్న లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మేకర్స్ యూఎస్ఏ టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న %టవఇఖం ుతీబర్ జఖ ుష్ట్రమఫ్తీవ%లో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు.

## గాయపడ్డ జర్నలిస్టుకు మోహన్‌బాబు లేఖ

మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనతో ఆగ్రహించిన జర్నలిస్ట్ సంఘాలు.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనలో గాయపడిన జర్నలిస్ట్‌కు మోహన్‌బాబు ఎట్టకేలకు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బహిరంగ లేఖ విడుదల చేశారు. కుటుంబ వివాదం ఘర్షణకు దారి తీసినట్లు చెప్పారు.ఈ ఘటనలో ఓ జర్నలిస్ట్ సోదరుడు గాయపడటం తనకు బాధ కలిగించిందని అన్నారు. ఈ ఘటన తర్వాత అనారోగ్యం కారణంగా 48 గంటల పాటు ఆసుపత్రిలో చేరడంతో వెంటనే స్పందించలేకపోయానని వివరణ ఇచ్చారు. ఆ రోజు తన ఇంటిగేటు విగిరిపోయిందని.. దాదాపు 30 నుంచి 50 మంది వ్యక్తులు ఇంట్లోకి చొచ్చుకొచ్చినట్లు వివరించారు. ఆ సమయంలో సహనాన్ని కోల్పోయినట్లు చెప్పారు. పరిస్థితి అదుపు చేసే క్రమంలో జర్నలిస్ట్‌కు గాయమైందని.. ఇది చాలా దురదృష్టకరమన్నారు. అతడికి, ఆయన కుటుంబానికి కలిగిన బాధకు తాను తీవ్రంగా చింతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. గాయపడ్డ జర్నలిస్ట్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా మోహన్‌బాబు కాంక్షించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.